నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్-ములుగు
శుక్రవారం | జులై 05, 2024 | www.navatelangana.com

నూతన చట్టాలపై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-నెక్కొండ



ఈ నెల నుంచి అమలైన కొత్త చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా పోలీసులు చొరవ తీసుకుని అవగాహన సదస్సులు నిర్వహించాలని నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ అన్నారు. నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను గురువారం నర్సంపేట ఏసీపీ కిరణ్‌కుమార్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. జులై 1నుంచి అమలైన కొత్త చట్టాల గురించి పోలీసులు పూర్తి అవగాహన పెంపొందించుకోవడంతో పాటు ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మండలంలో అనుమానాస్పద వ్యక్తులను, రౌడీ షీటర్ల కదలికలపై నిఘా పెట్టాలని, ఏ ఇతర నేరాలు చేస్తే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. పాత కేసులను త్వరితగా పూర్తి చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు సత్వరమే న్యాయ సేవలు అందించేలా వారితో మాట్లాడి పరిష్కరించే బాధ్యతను పోలీసు అధికారులు తీసుకోవాలని సూచించారు.

సీఐకి బీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని పసర పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ జి రవీందర్‌ను గురువారం బీఆర్ఎస్ నాయకులు లాకావత్ నరసింహనాయక్ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లాకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ ఈ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వర్తించి అందరి మన్ననలు పొంది మళ్లీ ఇక్కడికే సీఐగా రావడం హర్షనీయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శ్రీనివాసరావు, రామచందర్, నాయకులు బి మధు, చుక్క గట్టయ్య, శ్యామల సమ్మిరెడ్డి, జి శ్రీనివాసరావు, నాం పూర్ణచందర్, లకావత్ చందులాల్, అజ్మీర సురేష్, ఉట్ల మోహన్, బత్తుల రాణి, జి వెంకన్న, దర్శనాల సంజీవ, కొండ రమేష్, శ్రీనివాస్ గౌడ్, రాజ్యాలు, శ్యామ్ పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

నవతెలంగాణ-ములుగు

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, యూజీసీ చైర్మన్ మామిడాల జగదీష్‌కుమార్, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) చైర్మన్ ప్రదీప్‌కుమార్ జోషిలను భర్తరఫ్ చేయడంతో పాటు నీట్ పరీక్ష ఫలితాలను తక్షణమే రద్దు చేసి పరీక్షను మళ్లీ నిర్వహించి అభ్యర్థులకు సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. జిల్లా కేంద్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల, కళాశాలల విద్యాసంస్థల తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు కుమ్మరి సాగర్, నారా దిలీప్, మామిడిషెట్టి కోటి, తోకల రవి మాట్లాడారు.

నీట్, యూజీసీ-నెట్ పరీక్ష పేపర్ లీకేజీల వల్ల దేశంలో సుమారు 24లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, నీట్, నెట్ వంటి ప్రతిష్టాత్మకమైన ప్రవేశ పరీక్షల పేపర్ లీకేజీల ఉదాంతం రోజురోజుకు పెరిగి పెద్దదవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పేపర్ లీకేజీ కేసులో ఇప్పటి వరకు బీహార్ పోలీసులు 14మందిని అరెస్టు చేశారని, మరికొంత మందికి నోటీసులు జారీ చేసి సీబీఐ విచారణ అని చేతులు దులుపుకున్నారే తప్ప ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ దర్యాప్తు ఇంతవరకు చేయలేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నారా దిలీప్, యస్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిషెట్టి కోటి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తోకల రవి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం, ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజ్‌కుమార్, వేణు, ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్,



ముషారఫ్ అశోక్, నాయకులు సద్దాం హుస్సేన్ యస్ఎస్యుఐ నాయకులు గణేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట : నీట్ పరీక్ష నిర్వహణలో వైఫల్యం చెందినందుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పల్లెపు విజయ్ అన్నారు. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎన్డీఏ విద్యాశాఖ మంత్రి పూర్తిగా విఫలం అయ్యారని, నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలు పేపర్ లీకేజ్‌కు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. కార్పొరేట్ విద్యాసంస్థల్లో దోపిడీకి నియంత్రణ చట్టం చేసి అధిక ఫీజులను నియంత్రణ చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, రామ్ చరణ్, నరేష్ పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-వరంగల్

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న విద్యా సంస్థలు సంపూర్ణంగా బంద్ నిర్వహించాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై ఏఐఎస్‌బీ నాయకులు, విద్యార్థులు భారతి డిగ్రీ కళాశాల నుంచి పోచమ్మ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోచమ్మ జంక్షన్‌లో రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్‌నవీద్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం చెందారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి వల్ల నీట్ పరీక్ష నిర్వహణలో అవకతవకలు జరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నీట్ పరీక్ష వ్యవహారంలో న్యాయ విచారణ జరిపించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాష్ట్రంలో రూ.7100 కోట్ల ఫీజు బకాయిలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు.తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న వీసీ పోస్టులను కూడా భర్తీ చేయాలన్నారు. తక్షణమే విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్



చేశారు. ఈ కార్య క్రమంలో ఏఐఎస్‌బీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్, ప్రవీణ్, మోహన్ పాల్గొన్నారు.

నెక్కొండ : మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌ను విజయవంతంగా కొనసాగినట్టు వరంగల్ ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు బోడ శ్రీకాంత్‌నాయక్ చెప్పారు. ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు భూక్య శరత్ నాయక్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోత్ వినోద్ నాయక్‌తో కలిసి గురువారం విద్యాసంస్థల బంద్ చేపట్టారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ పట్టణ అధ్యక్షులు చల్లా చందురెడ్డి, బానోత్ రవికుమార్, భాస్కర్ పాల్గొన్నారు.

నల్లబెల్లి : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అవకతవకలపై సిబిసిఐడితో విచారణ జరిపించాలని ఏఐఎఫ్డిఎస్ డిమాండ్ చేస్తూ విద్యాసంస్థల బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్డిఎస్ డివిజన్ కార్యదర్శి మార్తా నాగరాజు మాట్లాడుతూ అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ చేయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు కె రాకేష్, జై రమేష్, రాజు, మధు, శివ, ప్రసాద్ పాల్గొన్నారు.

కాశిబుగ్గ : విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా వరంగల్ నగరంలోని విద్యాసంస్థల బంద్‌ను విజయవంతం చేసినట్లు ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హకీమ్ నవీద్ తెలిపారు. బంద్‌లో భాగంగా రంగసాయిపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలతో పాటు నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల తరగతులను ఏఐఎస్బి ఆధ్వర్యంలో బహిష్కరించారు. కార్యక్రమంలో ఏఐఎస్బి వరంగల్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్, నాయకులు ప్రవీణ్, మోహన్, పుర్కన్ పాల్గొన్నారు.



ఒకే వేదికపైకి పదార్ధ విజ్ఞాన పరిశోధకులు

డాక్టర్ టాటా నర్సింహారావు

'నిట్'లో రెండ్రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

దేశం నలుమూలల నుండి పదార్ధ విజ్ఞాన పరిశోధకులు ఒకే వేదికపైకి రావడం పట్ల ఎఆర్‌సిఐ మాజీ డైరెక్టర్ డాక్టర్ టాటా నర్సింహారావు హర్షం వ్యక్తం చేశారు. గురువారం వరంగల్ 'నిట్' బిఆర్ అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్ (ఎఎల్‌సి)లో 'ఇమెర్జింగ్ మల్టీ ఫంక్షనల్ మెటీరియల్స్ అండ్ డివైసెస్ ఫర్ సస్టెయినబుల్ టెక్నాలజీస్' అనే అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. రెండ్రోజులపాటు ఈ సదస్సు జరుగనుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ టాటా నర్సింహరావు పరిశోధకులనుద్దేశించి ప్రసంగించారు. ఈ సదస్సులో న్యూఢిల్లీలోని జామియా మిలియా ఇస్లామియా యూనివర్సిటీ ప్రొఫెసర్ టోకీర్ అహ్మద్ మాట్లాడుతూ మెరుగైన లక్షణాలు, స్థిరత్వంతో చర్యాత్మక పదార్ధాల రూపకల్పన అవసరాన్ని తీర్చడమే కాకుండా సాంకేతికతను వినియోగించడం ద్వారా కీలకమైన సామాజిక అవసరాలను తీర్చడంలో ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ప్రొఫెసర్ యోగేంద్రకుమార్ మిశ్రా మాట్లాడుతూ ఐఇఎండిఎస్‌టి అంతర్జాతీయ పరిశోధకులు, సంస్థల మధ్య సహకారం కోసం ఒక వేదికను అందిస్తుందన్నారు. ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి మాట్లాడుతూ ఇలాంటి అంతర్జాతీయ సదస్సు మా సంస్థలో నిర్వహించడం సంతోషంగా వుందన్నారు. కార్యనిర్వాహక కార్యదర్శి కె. థంగరాజు మాట్లాడుతూ సదస్సులో 280 పరిశోధనాత్మక పత్రాలు అందగా, 245 పత్రాలను ప్రదర్శన కోసం ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెండ్రోజుల ఈ అంతర్జాతీయ సదస్సులో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి 250 మంది పరిశోధకులు పాల్గొంటున్నారన్నారు.సదస్సు విజయవంతంగా నిర్వహించడానికి ఎస్ఇఆర్‌బి, డిఆర్‌డిఓ మరియు పరిశ్రమల నుండి ఆర్థిక మద్దతు లభించినట్లు తెలిపారు. డాక్టర్ టాటా నర్సింహారావు, ప్రొఫెసర్ టోకీర్ అహ్మద్, ప్రొఫెసర్ యోగేంద్ర కుమార్ మిశ్రా, కలిసి 250 పరిశోధనాత్మక వ్యాసాలతో కూడిన కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్‌ను విడుదల చేశారు. వరంగల్ 'నిట్' భౌతిక శాస్త్రం డీన్ ఆర్ అండ్ డి ప్రొఫెసర్ హరనాథ్, సమావేశ నిర్వాహక కార్యదర్శులు ప్రొఫెసర్ కె. థంగరాజు, వరంగల్ 'నిట్' ప్రొఫెసర్ సైదిరెడ్డి, ప్రొఫెసర్ డి పాల్ జోసెఫ్, ప్రొఫెసర్ వి. జయలక్ష్మీ, ప్రొఫెసర్ వెలవాన్ కతిర్వెల్ ఈ సదస్సును సమన్వయం చేశారు.



వరంగల్ నగరాభివృద్ధిపై మంత్రి 'పొంగులేటి' సమీక్షా

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ నగరాభివృద్ధిపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. గురువారం హైద్రాబాద్‌లో జరిగిన ఈ సమీక్షా సమావేశంలో మంత్రి వరంగల్ నగరంలోని ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు, వరంగల్ మాస్టర్ ప్లాన్, కాళోజీ కళాక్షేత్రం, నగరంలో వరద ముంపు నిరోధానికి నిర్మించాల్సిన రిటైనింగ్ వాల్‌ల నిర్మాణం తదితర పనులను సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రులు దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, మేయర్ గుండు సుధారాణి, సిఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు బస్వరాజ్ సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, దొంతి మాధవరెడ్డి, కెఆర్ నాగరాజు, ఎంఎయుడి ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిశోర్, సిడిఎంఎ విపి గౌతమ్, ఆర్ అండ్ బి స్పెషల్ సెక్రటరీ హరిచందన, వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, పి. ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖడే తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఐనవోలు మల్లన్నకు రుద్రాభిషేకం

నవతెలంగాణ-ఐనవోలు

శ్రీమల్లికార్జునస్వామి దేవస్థానంలో గురువారం మాసశివరాత్రి సందర్భంగా స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్ర హోమం, స్వామి వారి కళ్యాణం, ఒగ్గు పూజరులచే పెద్దపట్నం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, వేదపండిట్ గట్టు పురుషోత్తంశర్మ, విక్రాంత్ వినాయక్ జ్యోషి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

నవతెలంగాణ-ములుగు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులు అందరూ దారిద్ర్యరేఖకు దిగువనున్న వారే ఉంటారని, ఓపికతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలోని జగ్గన్నపేట గ్రామ పంచాయితీ పరిధిలోని సారంగపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. పుస్తకాలు, స్కూల్ యూనిఫాం ఇచ్చారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తరగతి గదులను, పాఠశాల ఆవరణ పరిశీలిస్తూ సమర్థ నిర్వహణకు ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సర్వన్‌కుమార్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, ఆర్ఐ విజయేందర్, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ భూమి పరిశీలన

ములుగు జిల్లా అభివృద్ధి పనులకు అవసరమైన భూమి పర్శిలించినట్లు



జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ ములుగు మండలంలోని జగన్నపేట గ్రామ పంచాయితీ పరిధిలోని సారంగపల్లిలో కేంద్రీయ విశ్వ విద్యాలయం కొరకు 6ఎకరాల స్థల పరిశీలన చేశారు. అనంతరం కలెక్టర్ చిన్న గుంటూరుపల్లిలో సమీకృత గురుకులాల విద్యా సంస్థల ఏర్పాటు కోసం అవసరమైన 20ఎకరాల స్థలాన్ని పరిశీలించారు. అనంతరం ఇంచర్లలో ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ములుగు తహసిల్దార్ విజయ భాస్కర్, ఆర్ఐ విజేందర్ పాల్గొన్నారు.

కన్నాయిగూడెం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

సంపూర్ణ అభియాన్ కార్యక్రమం ప్రారంభం

ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంగా ఎంపిక

నవతెలంగాణ-ములుగు

జిల్లాలోని కన్నాయిగూడెం మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. గురువారం జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, నీతి ఆయోగ్ ప్రొఫెషనల్ అధికారిని గాయత్రితో కలిసి కన్నాయిగూడెం ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంలో సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ములుగు జిల్లాలో కన్నాయిగూడెం మండలం ఆస్పిరేషనల్ బ్లాక్ మండలంగా ఎంపికైందని, దానిలో భాగంగా సంపూర్ణ అభియాన్ కార్యక్రమాన్ని ఈ నెల 4నుంచి30వ తేదీ వరకు నిర్వహించనున్నట్టు తెలిపారు. ముఖ్యంగా సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూచించిన ఆరు సూచికలను ప్రామాణికంగా తీసుకొని పూర్తిగా మండలంలో అమలు చేయాలని, ఆస్పిరేషనల్ బ్లాకు ఇన్స్పిరేషనల్ బాక్సుగా మార్చడానికి అన్ని రంగాల్లో ఆదర్శ మండలంగా తీర్చిదిద్దడానికి నీతి ఆయోగ్ సూచించిన 6 సూచికలను మూడు నెలల



ప్రణాళికలో 100శాతం అమలుపరిచడానికి సంపూర్ణత అభియాన్ మంచి కార్యక్రమం అని పేర్కొన్నారు. నీతి ఆయోగ్ అందించిన సూచికల్లో ముఖ్యంగా వైద్యరంగం, పౌష్టికాహారం, వ్యవసాయం, సాంఘిక సంక్షేమం ఈ నాలుగు రంగాల్లో కన్నాయిగూడెం మండలంలోని ప్రజలకు అందించడానికి నీతి ఆయోగ్ మూడు నెలల సంపూర్ణత అభియాన్ కార్యక్రమాన్ని ప్రారం భించిందని తెలిపారు. స్థానిక ఆశ్రమ బాలుల పాఠశాలలో సంపూర్ణ అభియాన్‌పై వ్యాసరచన పోటీలు, పోస్టర్ కాంపిటీషన్,క్విజ్ పోటీలు నిర్వహించి ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ శ్రీనివాస్‌కుమార్, డీఎంహెచ్ఓ అప్పయ్య, డీడబ్ల్యుఓ స్వర్ణలత లెనిన తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి మేకల రవి డిమాండ్ చేశారు. గురువారం శివనగర్‌లోని సిపిఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్‌లో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి మేకల రవి పార్టీ శ్రేణులతో కలిసి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు షేక్ బాష్మియా, పనాస ప్రసాద్, గుండె బద్రి, యాకూబ్, యాకాంతాచారి, నమోజ్ వెంకటాద్రి అనిల్ నవీన్ పాల్గొన్నారు.

నెక్కొండ : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని సీపీఐ నెక్కొండ మండల కార్యదర్శి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అన్నారు. గురువారం నెక్కొండ మండలంలోని పనికర గుడిసెల దగ్గర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి



సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సమావేశంలో కందిక చెన్నకేశవులు మాట్లాడారు. కార్యక్రమంలో మైదం యాకయ్య, చెలకలపల్లి శ్రీనివాస్, బక్కి నర్సయ్య, ఎండి పాషా, పిట్టల బుచ్చమ్మ, కనుకుల సుగుణమ్మ, పైండ్ల కమలమ్మ, చెలకలపల్లి సరోజన, కనకమ్మ నీలం, భద్రమ్మ, జమండ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

ఐదెకరాల వరకే రైతు భరోసా

నవతెలంగాణ-పర్వతగిరి

ఐదెకరాల భూమి ఉండి సాగు చేసుకున్నవారికే రైతు భరోసా అందించడం జరుగుతుందని వరంగల్ డీసీఓ సంజీవరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో గురువారం అత్యవసర సర్వసభ్య మహాజన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల నుంచి అధికశాతం సమాచారం సేకరణ చేయగా ఐదెకరాల భూమి వున్నవారికి వర్తింపజేయాలనే అభిప్రాయాల, ప్రభుత్వ నిర్ణయం మేరకే పరిగణనలోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మోటపోతుల మనోజ్‌కుమార్‌గౌడ్, మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్, అసిస్టెంట్ రిజిస్టర్ కీరు నాయక్, ఉపాధ్యక్షులు సందేల నవీన్, సంఘ



డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, రైతులు, ఏఈఓలు, సంఘ కార్యదర్శి సీఈఓ సురేష్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య

అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్‌జీ

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, ఉద్యమ కారుడు తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్‌జీ అన్నారు. బుధవారం దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి పురస్కరించుకొని సంక్షేమ భవన్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 'దొడ్డి కొమరయ్య' వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్‌జీ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణం, తెలంగాణ సాయుధ పోరాటానికి మహోన్నత ఉద్యమానికి ఆద్యుడు, తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్‌రెడ్డి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేట్ ఆఫీసర్ రాజ్‌కుమార్, దొడ్డి కొమరయ్య వారసుడు మేకల మహేందర్ (కేవైసిఎస్‌ప్రెసిడెంట్), ముంజాల బిక్షపతి, సంక్షేమ భవన కార్యాలయ సిబ్బంది, బీసీ వెల్ఫేర్ శాఖా ఉద్యోగులు సరిత, మానస, రేణుక, కుమారస్వామి, ప్రతాప్, జి.గోపాల్‌చారి, రత్నాకర్, నాల్గో తరగతి ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణ కోసం సహకరించాలి

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

వర్షాల కారణంగా మండల పరిధిలోని రోడ్లపై ఎక్కడైనా చెట్లు పడ్డ, ఏమైనా అంతరాయం ఏర్పడితే బాధ్యతగా అందరూ సహకరించాలని, లేదంటే పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి ప్రమాదాల నివారణ కోసం అందరూ సహకరించాలని తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి కోరారు. గురువారం తాడ్వాయి రోడ్డుపై పడిన చెట్లను ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్‌లు ఆర్మీ రమేష్, కాంతారావులు రోడ్డుకు అడ్డంగా కిందపడిన చెట్లను తొలగించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఈ వాన కాలంలో చెట్ల విరిగి రోడ్ల గడ్డంగా పడినట్లయితే, రాత్రి సమయంలో మోటార్ సైకిల్, వాహనాలపై వెళ్లే వారికి ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయని, ప్రతి ఒక్కరూ అడ్డంగా పడి ఉన్న చెట్లను తొలగించే ప్రయత్నం చేయాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

అలంకానిపేటలో వైస్ ఎంపీపీ వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల పరిషత్ ఉపాధ్యక్షులు, అలంకానిపేట ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్ పదవి విరమణ వీడ్కోలు సమావేశం గురువారం నిర్వహించారు. అలంకానిపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి మధు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మిరవితో పాటు పలువురు వైస్ ఎంపీపీ కర్పూరపు శ్రీనివాస్ ను శాలువాలతో సత్కరించి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, స్టేట్ మార్క్ ఫైడ్ డైరెక్టర్ సురం రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి, మాజీ ఉపసర్పంచ్ నర్సయ్య, మాజీ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్, బీజేపీ అధ్యక్షులు నీలం ఎలేందర్, ఎడ్ల సురేందర్, సదానందం పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
శుక్రవారం జులై 05, 2024 www.navatelangana.com

వరంగల్ విద్యా కేంద్రాలకు నిలయం

- హైదరాబాద్ తరహాలోనే జిల్లా కేంద్రంలో పరిశ్రమల ఏర్పాటు
- ఇతర ప్రదేశాలకు వెళ్లకుండా ఇంటి వద్దే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు
- పెండింగ్‌లో ఉన్న విమానాశ్రయ నిర్మాణానికి కృషి
- రాక్స్ ఐటీ సొల్యూషన్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-నయీంనగర్

వరంగల్ జిల్లా విద్యా కేంద్రాలకు నిలయమని ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇండస్ట్రీస్ కామర్స్, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. గురువారం హనుమకొండలో రావుల రంజిత్ ఏర్పాటు చేసిన రాక్స్‌ఐటీసొల్యూషన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విదేశాల్లో స్థిరపడ్డ మనతెలంగాణ పౌరులందరు ముందుకు వచ్చి ఇక్కడ నగరాల్లో వారి వ్యాపార సంస్థలను ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. రావుల రంజిత్ తన సొంత ప్రాంతం తనసొంత జిల్లాఅనే ఆలోచన చేసి అమెరికాలో స్థిరపడి వ్యాపారం చేస్తూ ఇక్కడ స్థానికులకు సహాయం చేయాలనే లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేశారని ఇది చాలా సంతోషకరమైన విషయమన్నారు. ప్రతి ఒక్కరూ హైదరాబాదులోనే వ్యాపారం చేస్తూ అక్కడే స్థిరపడాలనే ఉద్దేశంతో కాకుండా, వరంగల్‌నగరం కూడా చదువులకు కేంద్రంగా విజ్ఞానానికి నిలయంగా అనేక కళాశాలకు పుట్టినిల్లుగా నిలిచిందన్నారు. ఇక్కడ ఉన్న మానవ వనరులు అమెరికా, ఇతర ప్రదేశాలకు వెళ్లకుండా వారి ఇంటి వద్దనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు కల్పించాలనే ఉద్దేశంతో స్థానికంగానే చిన్న సూక్ష్మ మధ్య తరహా, సాఫ్ట్వేర్ రంగానికి పెద్దపీట వేయాలని ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

ఆ లక్ష్యంలో భాగంగానే వరంగల్, ఖమ్మం, కరీంనగర్, నిజమాబాద్ లాంటి నగరాలలో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ఈ ప్రాంత వాసులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో మన రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఇక్కడ సంస్థలు ఏర్పాటు చేసే వారికి పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. ఇక్కడఉన్న విమానాశ్రయ నిర్మాణం పెండింగ్‌లో ఉందని ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం త్వరలోనే సమస్యను పరిష్కరించి విమానాశ్రయం ఏర్పాటు చేస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. హనుమకొండ, వరంగల్‌లో సాఫ్ట్‌వేర్ రంగానికి పరిమితం కాకుండా ఇక్కడ ఏర్పాటు చేయబోతున్న పరిశ్రమలు ముఖ్యంగా టెక్స్‌టైల్ పరిశ్రమకు సంబంధించిన వాటిని కూడా త్వరలో ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారని తెలిపారు. సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలకు సంబంధించిన పాలసీని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. రాబోయే రోజుల్లో హైదరాబాద్ తర్వాత వరంగల్‌కు ప్రాధాన్యతను ఇస్తామన్నారు. ప్రభుత్వపరంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడానికి టీజీపీఎస్సీ ద్వారా నోటిఫికేషన్ ద్వారా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ప్రైవేట్ రంగంలో కూడా ఉపాధి కల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, రాక్స్ ఐటి సొల్యూషన్స్ స్థాపకులు రావుల రంజిత్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ సేవలు గ్రామాలకు విస్తరించాలి

- శాసనమండలి ఉపాధ్యక్షుడు బండా ప్రకాశ్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



లయన్స్ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని, శాసన మండలి వైస్‌చైర్మన్ బండా ప్రకాశ్ అన్నారు. ప్రభుత్వ రంగసంస్థలు తాము పొందిన లాభాల్లో సిఎస్ఆర్ కింద అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తాయని ఆ కార్యక్రమాల్లో ప్రభుత్వాలు అంతర్జాతీయ లయన్స్‌క్లబ్‌లాంటి సంస్థల సహకారం తీసుకోవాలన్నారు. శాయంపేట లయన్స్‌భవన్ సమావేశ మందిరంలో లయన్ చొప్పరి సోమయ్య అధ్య క్షతన జరిగిన లయన్స్‌క్లబ్ ఆఫ్ థౌజండ్ ఫిల్లర్స్ 27వ కార్యవర్గ పదవీ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ స్వచ్ఛందంగా సామాజికసేవ చేసినవారికి సంఘంలో తగిన గుర్తింపు వుంటుందన్నారు. వేరువేరు స్వచ్ఛందసంస్థల పేరుతో ప్రభుత్వ సాయంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నా తగిన ఫలితాలు రావడంలేదని లయన్స్‌క్లబ్ లాంటి సంస్థలకు ప్రభుత్వం సియస్ఆర్ నిధులచే చేపట్టేకార్యక్రమాలు అప్పగించాలని ఈ విషయాన్ని రాజ్యసభలో ప్రస్తావించినట్లు వివరించారు. సభాధ్యక్షులు చొప్పరి సోమయ్య, జిల్లా గవర్నర్ సూచనల మేరకు అత్యు త్తమ సంస్థగా పేరు సంపాదించే దిశగా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో కార్యదర్శి వెంకన్న, కోశాధికారి రవి,వెంకట్‌రెడ్డి, చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకం : కెప్టెన్ లక్ష్మీకాంతరావు

నవతెలంగాణ-హసన్‌పర్తి



శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజా సంరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని మాజీ రాజ్యసభ సభ్యుడు, కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు అన్నారు. మండలంలోని ఎర్రగట్టుగుట్ట క్రాసురోడ్డులోని సంస్థాగత సామాజిక బాధ్యతలో భాగంగా కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్‌కు నాలుగు కంప్యూటర్లు, రెండు ప్రింటర్లను కిట్స్ చైర్మెన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు, కోశాధికారి పి,నారాయణరెడ్డి చేతుల మీదుగా కేయూ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ సమక్షంలో విరాళంగా అందజేశారు. అనంతరం కేయూ ఇన్‌స్పెక్టర్ సంజీవ్ మాట్లాడుతూ సరికొత్త కంప్యూటర్లు, ప్రింటర్లను అందించినందుకు కిట్స్ వరంగల్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.అశోక్‌రెడ్డి, కేయూ సబ్ ఇన్‌స్పెక్టర్ రాజుకుమార్, రిజిస్ట్రార్ ఎం.కోమల్‌రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ పింగిళి రమేష్‌రెడ్డి, కిట్స్ పీఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

పదవిలేకున్నా ప్రజా సమస్యలపై పనిచేయాలి : మంత్రి పొన్నం





నవతెలంగాణ-భీమదేవరపల్లి

పదవి లేకున్నా మాజీ ఎంపీటీసీలు ప్రజా సమస్యలపై దృష్టిసారించి అధికారులకు తెలిపాలని బీసీ సంక్షేమం రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. భీమదేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీటీసీలకు ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి మంత్రి పొన్నం హాజరై ఎంపీటీసీలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం ఉన్నా లేకున్నా ప్రజలకు సేవ చేయాలన్నారు. గ్రామాల్లోని పెండింగ్ సమస్యలు అధికారులు బాధ్యతగా ఇకనుండి తీర్చవలసి ఉంటుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే వరకు అధికారులు బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్, జడ్పిటిసి వంగ రవి, మాజీ ఎంపీపీ జక్కుల అనిత రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఎంపీడీవో వీరేశం, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ వైస్ ఎంపీపీ మాడుగుల ఎల్లా, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : పదవి ముగిసిన ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం ఎల్కతుర్తి మండలకేంద్రంలోని రైతువేదికలో నిర్వహించిన, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీలు ఏవి అయినా ప్రజాస్వామ్యం మీద నమ్మకంతో వారి శక్తికి మించి బాధ్యతలు నిర్వహించారన్నారు. రాజకీయాలలో రిజర్వేషన్ అంబేద్కర్ ఇచ్చిన మహిళలకు 50 శాతం రిజర్వేషన్ సోనియాగాంధీ ఇచ్చారని తెలిపారు. మాజీ ప్రజా ప్రతినిధులు అయినా, రాజకీయాల కతీతంగా ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రాజకీయాలు పూర్తిగా కలుషితమయ్యాయని గతంలో పార్లమెంటులో చర్చ యుద్ధంలో జరిగిన బయటకు వచ్చి అందరూ కలిసి చాయ్ తాగేవారని, కానీ నేటి రాజకీయాలు అలాలేవు అని ఆవేదన వ్యక్తం చేశారు.

పదవి అయిపోయిందని ఎంపీటీసీలు బాధపడాల్సిన పనిలేదు, ప్రజా జీవితంలో కొనసాగాలని సూచించారు. హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు ప్రజలే కేంద్రంగా రాజకీయాలు చేయాలని సూచించారు. రాజకీయ పార్టీల స్వభావాలు వేరైనా అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు తనకు సహకరించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగేడ నగేష్, సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, ఎంపీడీవో విజయ్ కుమార్, తహశీల్దార్ జగత్ సింగ్, వ్యవసాయ శాఖ ఏవో రాజ్‌కుమార్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు మాజీ సర్పంచ్ లు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో సమాజం కోసం పోరాడాలి







- సీపీఎం జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి

నవతెలంగాణ-నయీంనగర్

భూమికోసం భుక్తి కోసం వెట్టిచారికి విముక్తి కోసం దొరల, భూస్వాముల, జాగీర్దార్ల, నైజాం పాలకులపై సాగించిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో నేటి సమాజంలో ఉన్న దోపిడీ అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బొట్లచక్రపాణి పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యాలయంలో గురువారం రోజున 78వ వర్ధంతిని పురస్కరించుకొని దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ బాంచన్ దొర నీ కాళ్ళు మొక్కుతా, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సాగిన విప్లవ పోరాటం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని, ఆ పోరాటంలో దొడ్డి మల్లయ్య, కొమురయ్యలు ఎర్ర జెండా చేతబట్టి ఆంధ్ర మహాసభ నాయకత్వంలో దొరల ఆగడాలతో విసిగి వేసారిన ప్రజలను ఐక్యంచేసి భూస్వాముల జాగీర్దార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించి ఆ పోరాటంలో విస్నూరి దేశ్ ముఖ్‌లకు, నైజాంపాలనపై పిడికిలెత్తి అసువులు బాసిన తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని ఆయన అన్నారు. ఆ పోరాటాన్ని ఆయన స్ఫూర్తిగా తీసుకొని నేటి సమాజంలో ఉన్న దోపిడీ అణిచివేత,అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడమే దొడ్డి కొమురయ్యకు ఇచ్చే ఘనమైన నివాళులని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవ రెడ్డి, ఎం.చుక్కయ్య, జిల్లా కమిటీ సభ్యులు వాంకుడోత్ వీరన్న, నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేష్, మల్లయ్య మంద మల్లేశం, రమేష్, పాపయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలను కొనసాగించాలి

సుబేదారి : తెలంగాణ సాయుధపోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమం గురువారం హనుమకొండలోని ఉపసంచాలకులు, వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యాలయంలో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల సంక్షే మ అధికారి, ఉపసంచాలకులు జి.రాంరెడ్డి హనుమకొండ, అధికారులు, కులసంఘాల నాయకులు హాజరై దొడ్డి కొము రయ్య చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి రాంరెడ్డి మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జీవితం మన అందరికీ ఆదర్శనీయమని , అతని ఆశయాలను కొనసాగించాలని కోరినారు. ఇట్టి కార్యక్రమములో అధికారులు, కులసంఘ నాయకులు బుట్టి శ్యామ్ యాదవ్, ఆసనాల శ్రీనివాసు, కె. లింగయ్య, పి. రమేష్, కె. ప్రకాష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డీకే స్ఫూర్తితో గొల్లకురుమలు ఉద్యమించాలి : గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం

ఐనవోలు : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో గొల్లకురుమలు ఉద్యమించాలని జీఎంపీఎస్ ఐనవోలు మండల ప్రధాన కార్యదర్శి నల్లబెట్ట చిన్న రాజు పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా కడవెండిలోని ఆయన చిత్రపటానికి సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నల్లబెట్ట చిన్న రాజు మాట్లాడుతూ సామాన్య గొర్రెల కాపరుల కుటుంబంలో పుట్టిన కొమురయ్య భూమి, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తర పోరాటంలో అమరుడై ఎంతో మందికి దిక్సూచి అయ్యాడన్నారు. దిడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి నేటి తరానికి అందించాలన్నారు.

ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిగుర్ల చేరాలు, ముడిక కుమారస్వామి, రాజారపు నిఖిల్, రాజారపు రాజు, నక్క కొమురయ్య, రాజారపుపరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల్లో కమీషన్ల దందా

- వివోఏలకు ముందుగా పైసలిస్తేనే రుణం పక్కా!
- ఎస్‌హెచ్‌జీ సభ్యుల వద్ద రూ.1000 వరకు వసూలు
- అధికారుల అండతో సాగుతోందని ఆరోపణలు

నవతెలంగాణ-ఆత్మకూరు

గ్రామీణ మహిళలు అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వాలు మహిళల సంఘాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఏర్పడిన గ్రూపులు సమైక్య సంఘాలుగా ముందుకు సాగుతున్నాయి. ఇలా సమైక్య సంఘాలకు మండలానికి ఒక మండల అధికారి ఎపిఎం, మండలంలో మూడు ముగ్గురు క్లస్టర్ కో-ఆర్డినేటర్ అధికారులు, విలేజ్ ఆర్గనైజేషన్ లు, ప్రతీ గ్రామానికి ఒక క్షేత్రస్థాయి విఓఏ లు ఉంటారు. ఇంతా వ్యవస్థ ఉన్నా ఆత్మకూరు మండలంలో మహిళ సంఘాల్లో కమిషన్ల దందా గుట్టుచప్పుడు కాకుండా చాలాఏళ్లుగా జరుగుతుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళా సంఘాలకు గ్రూపులపై విఓఎ ఆధ్వర్యంలో ఖాతా పుస్తకాలు, తీర్మానాలు రాసి సంఘాలను సక్రమంగా నిర్వహించాల్సిన కొందరు నిర్వాహకులు అక్రమార్గంలో వెళ్తూ లోన్ తీసుకునే నిరుపేద మహిళల వద్ద కమిషన్లు దండుకుం టున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మహిళా సంఘం వారు రుణం తీసుకుంటే వారినుంచి రూ.5వేల నుండి రూ.6వేలు తీసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆత్మకూరు మండలంలో 19గ్రామాల్లో 877 మహిళా సంఘాలు, 87770 సభ్యులు ఉండగా 30 వీఒలకు అలాగే 30మంది వీఒఏలు ఉన్నారు.

మండలవ్యాప్తంగా గ్రామాల్లో మహిళా సంఘాల్లో కమీషన్ల దందా గుట్టుచప్పుడు కాకుండా చాలా ఏళ్లుగా నడుస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గ్రామాల్లో రుణంతీసుకునే ఒక్కో మహిళ దగ్గర రూ.600 నుండి రూ.1000లు వరకు తీసుకుంటున్నట్టు ప్రచారం జరుగుతుంది. రుణంకు ముందుగానే డబ్బులు ఇస్తేనే పక్కాగా మంజూరవుతున్నట్లు వినికిడి. ఈ వ్యవహారం గ్రామస్థాయి నుండి మండల స్థాయి అధికారుల వరకు కమిషన్లు అందడంతో సైలెంట్‌గా ఈ దందా మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతుందని గ్రామాల్లో మహిళలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం మహిళా సంఘాల్లో జరుగుతున్న ఈ కమిషన్ల దందాపై దృష్టిసారించి పేద మహిళలను న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం : డి.లలితా దేవి, ఐకేపీ ఏపీఎం

మండలంలోని మహిళా సంఘాల్లో ఎలాంటి వసూళ్లు జరగటంలేదు. సంఘాల్లో ఎవరైనా కమిషన్లు ఏమైనా తీసుకున్నట్లయితే మహిళలు నిర్భయంగా తనకు ఫిర్యాదు చేయాలని కోరారు. వారి పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

నగరంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం







నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన బంద్ హనుమకొండ జిల్లా కేంద్రంలో విజయవంతమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఈ బందుకు సహకరించిన ప్రతీ ఒక్కరికి, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హన్మకొండ నగరంలో వివిధ విద్యా సంస్థల్లో బంద్ నిర్వహించి అనంతరం నగరంలో పెద్దఎత్తున వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బైకు ర్యాలీ నిర్వహించారు.

శాయంపేట : నీట్, నెట్ పరీక్షల లీకేజీ పై స్పందిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనా మా చేయాలని ఎస్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు మారెపల్లి రఘువర్మ డిమాండ్ చేశారు. నీట్, నెట్ పరీక్షల లీకేజీ పై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు దేశవ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల బంద్‌కు పిలుపునివ్వడంతో గురువారం మండల పరిధిలోని 24 గ్రామాలలో పాఠశాలలను కళాశాలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా రఘువర్మ మాట్లాడుతూ ఎన్టీఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో 65 పేపర్ లీకేజీలు జరిగాయని, దీంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీలపై పార్లమెంటులో చర్చించి నిరుద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొమ్ముల వెంకటేష్, బిట్టు, కోల లక్ష్మణ్, సన్నీ, చరణ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

పరకాల : ఎస్ఎఫ్ఐ, వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపు మేరకు పట్టణం తో పాటు మండల కేంద్రంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో స్వచ్ఛందంగా బందుకు మద్దతు తెలుపుతూ ప్రశాంతంగా పాఠశాలలబంద్ జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ అన్నారు. గురువారం విద్యాసంస్థల బంధు పిలుపు మేరకు పట్టణంలోని పలు ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాల, కళాశాలలను బంద్ చేయించారు. నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేసేలా చూడాలని లేనిపక్షంలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరిస్తూ అసమర్థత పాల నిర్వహిస్తున్న కేంద్ర విద్యాశాఖ మంత్రివర్యులు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు ప్రశాంత్ , ఈశ్వర్, హేమంత్, ప్రేమ్, సన్నీతదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య వర్ధంతిపై ఇంత నిర్లక్ష్యమా ?

నవతెలంగాణ-సుబేదారి



భూమికోసం, భుక్తి కోసం , వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో తొలిసారిగా అమరుడైన దొడ్డి కొమరయ్య వర్ధంతిపై అధికారులు నిర్లక్ష్యం వహించారని గొర్రెలు మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్ధంతిని నామమాత్రంగా జరిపారని అన్నారు. దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా ప్రజా సంఘాలకు రాత్రి 9 గంటలకు సమాచారం ఇవ్వడం, కనీసం బయట ఫ్లెక్సీ కూడా ఏర్పాటు చేయకపోవడం అసలు కలెక్టర్ కార్యాలయంలోనే ఎవరికి తెలువకపోవడం దురదష్టం అని అన్నారు. ప్రభుత్వం దొడ్డి కొమరయ్య వర్ధంతి అధికారికంగా నిర్వహించాలని ప్రకటించిన ప్రజా సంఘాలకు సమాచారం సరి అయిన టైములో ఇవ్వకపోవడం ఇంత నిర్లక్ష్యమా అని ప్రశ్నించి ఆవేదన వ్యక్తం చేశారు. సంఘం జిల్లా కార్యదర్శి లింగయ్య పలు అంశాలను బీసీ వెల్ఫేర్ అధికార దష్టికి ఈ క్రింది విషయాలను తీసుకెళ్లారు. భవిష్యత్తులో జరిగే దొడ్డి కొమురయ్య జయంతి వర్ధంతిలను మండల స్థాయి వరకు ప్రభుత్వం అధికారికంగా జరపాలని దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని హన్మకొండలో ఏర్పాటు చేయాలని దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని సంఘాలను ఐక్యం చేసి జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు. దీనికి స్పందించిన బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

ఆత్మకూరు చెరువుకట్ట మరమ్మతు పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు పెద్ద చె రువు కట్ట శిథిలావస్థలో ఉన్నదని తెలుసుకున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి బుధవారం ఐబీ అధికారులు, రైతులతో కలిసి చెరువు కట్టను తూములను, మత్తడిని పరిశీలించారు. చెరువు కట్ట ధ్వంసమై తూములు దెబ్బతిని ఉండడంతో వర్షాకాలంలో భారీవర్షాలు పడితే చెరువుతెగిపోయి కామారం, చౌళ్లపల్లి గ్రామాలకు ముప్పు ఏర్పడు తుంది. కావున యుద్ధ ప్రాతిపదికన కట్టను, తూములను తాత్కాలిక మరమ్మ తుల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాలతో గురువారం చెరువుకట్ట తూముల, మరమ్మతు పనులు ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, జెడ్పిటిసి కక్కేర్ల రాధికరాజుగౌడ్‌లు ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంటనే స్పందించి ఒక రైతు బిడ్డగా కట్టను మర మ్మత్తులు చేయిస్తున్న పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి ఆత్మకూరు, గుడెప్పాడ్, కామారం గ్రామాల రైతుల పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు వారు తెలిపారు. చెరువు పనులను ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు ధన్యవాదాలు తెలిపారు. ఆత్మకూరు పెద్ద చెరువు మరమ్మతుల పనులు ప్రారంభించడం పై ఆత్మకూర్, కామారం, గుడెప్పాహడ్ రైతులు హర్షంవ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రేవూరికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్‌గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, పరకాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, దాసరి బిక్షపతి, మత్స్య శాఖ చైర్మన్ బయ్యా తిరుపతి, టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, మాజీ సర్పంచ్ నాగలి స్యామెల్, కట్కూరి కష్టారెడ్డి మల్లారెడ్డి, డీఈ వేణుగోపాల్, ఎఇ జ్యోతి రాణి, మత్స్య శాఖ డైరెక్టర్లు కుక్కల రఘు, గుండెబోయిన బిక్షపతి, భయ్యా నరేష్ ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పుల సుదర్శన్, మాజీ వార్డ్ మెంబర్ రవి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జయశంకర్ భూపాలపల్లి
శుక్రవారం జులై 05, 2024
www.navatelangana.com



దొడ్డి కొమురయ్య ఆదర్శప్రాయుడు

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆదర్శప్రాయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం బీసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హలులో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కొమురయ్య చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, విముక్తి పోరాడిన మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్యనేని అన్నారు. వారి ఆశయాలను నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. బీసీ సంక్షేమ అధికారి శైలజ, బీసీ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గంజాయి సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖర్



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

గంజాయి సేవించి జీవితాలను నాశనం చేసుకోవద్దని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. గురువారం భూపాలపల్లి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాల అవగాహన, గంజాయి సేవిస్తూ పట్టుబడిన వారికి భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్పీ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లాలో గంజాయి నియంత్రణకు స్పెషల్ డ్రైవ్ నిరహిస్తున్నామని, గంజాయి వినియోగదారులు, రవాణాదారులపై నిఘా పెట్టామని అన్నారు. గంజాయి రవాణా చేసే ముఠాలపై చర్యలు తప్పవని, గంజాయి నియంత్రణకు జిల్లా టాస్క్ ఫోర్స్ టీం ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాకు సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ లోని గడ్చిరోలి, చంద్రపూర్, బీజాపూర్ నుంచి గంజాయి రవాణా అయ్యే అవకాశం ఉందని, జిల్లా టాస్క్‌ఫోర్స్ టీంలు గంజాయి రవాణాదారులకు చెక్ పెడతాయని అన్నారు. పదే పదే నేరాలకు పాల్పడుతూ, గంజాయి రవాణా చేస్తూ పట్టుబడితే పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు. చెడు వ్యసనాలను దూరం చేసుకొని మంచి ప్రవర్తనతో మెలగాలని అన్నారు. గంజాయికి అలవాటుపడిన వారు ఉంటే వారి వివరాలు తెలియజేయాలని అన్నారు. సమాచారం అందజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని అన్నారు. గంజాయి అక్రమరవాణాకు పాల్పడడం, మత్తుపదార్థాల వినియోగించే వారిని ప్రోత్సహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ ఏ సంపత్‌రావు, భూపాలపల్లి సీఐ డి నరేష్‌కుమార్, చిట్యాల సీఐ డి మల్లేష్, ఎస్సైలు సుధాకర్, సాంబమూర్తి, రవికుమార్, అశోక్, ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలి

డీహెచ్‌పీఎస్ నాయకులు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలనీ డి హెచ్ పి ఎస్ నాయకులు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో ఏవో మహేష్‌బాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా డీహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మరాటీ కాంతారావు, రాసపల్లి భద్రయ్య మాట్లాడుతూ... అర్హులైన వారందరికీ వెంటనే రేషన్ కార్డులు మంజూరు చేయాలని అన్నారు. పదేండ్ల నుండి కొత్త రేషన్ కార్డులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దళితవాడల్లో ఎస్సీ సబ్ ప్లాన్ కింద మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న దళితులందరికీ పట్టాలు ఇవ్వాలని, దళితులు సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములకు సీలింగ్ యాక్ట్ తొలగించాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని కోరారు. కొత్తగా కార్పొరేషన్ నుండి రుణాలు మంజూరు చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌పిఎస్ జిల్లా నాయకులు నేరెళ్ల జోసఫ్, పొనగంటి లావణ్య, పీక రవికాంత్, బౌద్ధ కమలాకర్, పెద్దమామల సంధ్య తదితరులు పాల్గొన్నారు.

అక్షరాన్ని ఆయుధంగా వాడుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

విద్యార్థులు అక్షరాన్ని ఆయుధంగా వాడుకొని ఉన్నతశిఖరాలను చేరుకోవాలని ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు సూచించారు. గురువారం మండల కేంద్రమైన తాడిచెర్లలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మల్కా భాస్కర్‌రావు అధ్యర్యంలో పాఠశాల ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో టాపర్, మండల టాపర్‌గా నిలిచిన తాండ్ర నక్షత్రకు రూ.3వేలు, ద్వితీయ స్థాయిలో నిలిచిన బండి అదిత, మేనం నవ్య పైడాకుల మనస్విని తదితర విద్యార్థులకు ఒక్కొరికి రూ.2వేల నగదు సువర్ణ సులోచన, మంథని వాస్తవ్యులు ఎస్వి యూనివర్సిటీ రిటైర్మెంట్ అసోసియేట్ ప్రొఫెసర్ గణపతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మీయ వీడ్కోలు సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు,జెడ్పిటిసి అయిత కోమల రాజిరెడ్డి, తాడిచెర్ల ఎంపిటిసి సభ్యురాలు రావుల కల్పన మొగిలి,కొప్సన్ ఆయూబ్ ఖాన్ పదవీకాలం గురువారంతో ముగియడంతో మండల ఎంపిడిఓ శ్యాంసుందర్, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి తోపాటు హాజరైన ఎంపిటిసి సబ్యులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడారు గ్రామాల్లో ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంపిపి తోపాటు సభ్యుల సేవలు అభినందనీయమన్నారు. అనంతరం ఎంపీటీసీలు వారు చేసిన పనులు, పడ్డ కష్టాలు,ఎదుర్కొన్న సమస్యలు, పరిష్కరించిన పనులు, వివిధ అంశాలపై కులాకుశంగా మాట్లాడుకొని, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించిట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు.

పేద ప్రజల సేవకుడు 'మల్లన్న'

కాంగ్రెస్ మండల నాయకుల ఆత్మీయ సన్మానం



నవతెలంగాణ-మల్హర్‌రావు

పేద ప్రజల సేవకుడు మల్లన్న, అలియాసిస్ మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం నాటితో ఎంపిపి పదవీకాలం ముగియడంతో ఎంపీపీ స్వగ్రామం పెద్దతూడ్ల గ్రామంలో ఆయన నివాసంలో గురువారం భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి సవెంధర్, మండల మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,మార్కెట్ మాజీ డైరెక్టర్ బోయిని రాజయ్య యాదవ్, మాజీ కోప్సన్ సభ్యుడు కలిమోద్దీన్,వేల్పుల మహేందర్,ఎడ్ల రాము తదితరులు ఎంపిపి దంపతులకు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఎంపీపీ మలహల్ రావు ఐదేళ్లలో మండల ప్రజలకు అందించిన సేవలు గొప్పవన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామనని అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు.

దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

పేదల గుడిసెలకు పట్టాలు సాధించాలి

సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి



దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఆయన స్ఫూర్తితో పేదల గుడిసెలకు పట్టాలు సాధించాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు వెలిశెట్టి రాజయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసమే దొడ్డి కొమరయ్య పోరాటం చేశారని అన్నారు. దొడ్డి కొమురయ్య, ఐలమ్మ, బందగీ, రాను నాయక్ లాంటి వారు సాధారణ పేద కుటుంబాలలో పుట్టి అసమాన త్యాగాల ద్వారా, పీడిత ప్రజలకోసం నిలబడటం వల్లే చరిత్రలో అజరామరంగా నిలిచి పోయారన్నారు. దొరల అణిచివేతకు, అరాచకాలకు వ్యతిరేకంగా, కౌలు, లెవీ రద్దు చేయాలని, కూలిరేట్లు పెంచాలని, పేదలకు భూములు పంచాలని, వెట్టి చాకిరి నిర్మూలించాలని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ప్రజా పోరాటాలు పెరిగాయన్నారు. నిరసన ప్రదర్శనలు, సభలు, వినతులు వంటి ప్రజాస్వామిక పద్ధతులలో పోరా టాలు జరుగుతున్నాయన్నారు. కొమురయ్య చేసిన పోరా టాన్ని కొంతమంది మతోన్మాదులు మతం రంగు పొడిని వక్రీకరించడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనిని తెలంగాణ ప్రజలు ఎట్టి పరిస్థితులలో సహించడానికి వీల్లేద న్నారు. భూస్వామ్య వ్యవస్థను కూల్చడం, వెట్టిచాకిరి, దోపిడీ, పీడనలు లేని వ్యవస్థ కోసం జరుగుతున్న పోరాటం కోసం దొడ్డి కొమురయ్య రక్త తర్పణం చేశాడని తెలిపారు. మరో వైపు దేశంలో కార్పొరేట్ శక్తుల, మతోన్మాదుల కూటమి దేశా న్ని పట్టిపీడిస్తున్నదని అన్నారు. ప్రజా వనరులన్నిటిని దోచి పెద్ద పెద్ద పెట్టుబడిదారుల ఖజానా నింపుతుందన్నారు. దినిని సమూలంగా మార్చాలని, ఆ మార్పు కోసం అంకిత భావంతో పనిచేయడమే దొడ్డి కొమురయ్యకు నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గడప శేఖర్, మేకల మహేందర్, నూనెటి నరేష్, వంగాల విజయలక్ష్మి, రాగిణి, జ్ఞానేశ్వరి, మల్లేశ్వరి, గట్టు శంకర్, శంకరమూర్తి, పుట్టపాక సమ్మయ్య, వసంత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజాప్రతినిధుల పాత్ర కీలకం

జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

పదవికే విరమణ ప్రజాసేవకు కాదు

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి





జిల్లా అభివృద్ధిలో స్థానిక సంస్థల ప్రజాప్రతిని ధుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో జెడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు 5 సం వత్సరాలు పదవీకాలం దిగ్విజయంగా పూర్తి చేసు కున్న సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి జెడ్పీ సీఈవో విజయలక్ష్మి అధ్యక్షత వహించింది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద వీ కాలం ముగిసిన సందర్భంగా జెడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మె ల్యే గండ్ర సత్యనారాయణరావు పుష్ప గుచ్చాలు, శాలువా, మెమెంటోలతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ... ఐదేళ్ల పదవీకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఎన్నో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించారని వారి సేవలను కొనియాడారు. స్థానిక సంస్థల ప్రజాప్రతిని ధులు ప్రజా సమస్యలను తన దృష్టికి తీసుకురావా లని, జిల్లా అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లా డుతూ.... పదవికే విరమణ తప్ప ప్రజాసేవకు కాద న్నారు. ప్రజా స్వామ్యంలో ప్రతి 5 సంవత్సరాలకు ఎన్నికలు జరగడం సహజమని, ఓటేసి గెలిపించిన ప్రజలకు పదవిలో ఉన్న లేకున్నా ప్రజాసేవ చేయా లని అన్నారు. ప్రజల మన్ననలు పొందిన ప్రజాప్రతినిధులు రాబోయే రోజుల్లో గొప్ప స్థానాలలో ఉంటారని తెలిపారు. జెడ్పీ చైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణి మాట్లాడుతూ... గత ఐదు సంవత్సరాలుగా జిల్లాలోని పలు సమస్యలపై జిల్లా పరిషత్ సమావేశాలు నిర్వహించి అనేక తీర్మానాలు చేశామన్నారు. జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించామని సహకరించిన జెడ్పీటీసీలు, ఎంపీపీలు, కో ఆప్షన్ సభ్యులకు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జెడ్పీ సీఈఓ విజయలక్ష్మి వైస్ చైర్‌పర్సన్ కళ్లెపు శోభ రఘుపతి రావు, జెడ్పీటీసీలు లింగమల శారద, గుడాల అరుణ, అయితే కోమల, సాయిని విజయ, గౌరై సాగర్, పులి తిరుపతిరెడ్డి, జోరుక సదయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి సంజీవరావు, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి ఎం విజయభాస్కర్, డిపిఓ నారాయణ రావు, డీసీఓ శైలజ, డీఆర్‌డీఓ నరేష్, సీపీఓ సామ్యూల్, డీఈవో ముద్దమల్ల రాజేందర్‌తో పాటు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న చంద్రబోస్

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-చిట్యాల



ఆస్కార్ అవార్డు గ్రహీత సినీ గేయ రచయిత చంద్రబోస్‌కు ఆస్కార్ అవార్డు వచ్చిన సమయంలో తన గ్రామానికి ఆస్కార్ గ్రంథాలయం ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చి ఆ హామీని నిలబెట్టుకున్న గొప్ప వ్యక్తి చంద్రబోస్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రూ.36 లక్షలతో చల్లగరిగ గ్రామంలో ఏర్పాటు చేసిన ఆస్కార్ లైబ్రరీని చంద్రబోస్ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. అనంతరం గురు వారం మండలంలో డెలివరీ గ్రామంలో లైబ్రరీ ఆవరణలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని చంద్రబోస్‌తో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించి మొక్కను నాటారు. అనంతరం రూ.36 లక్షలతో రెండంతస్తులతో ఏర్పాటు చేసిన లైబ్రరీని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చంద్రబోస్ తన చిన్నతనంలో ఇదే స్థలంలో ఉన్న పాత లైబ్రరీ లోనే చదువుకుని ఈరోజు ఈ స్థాయికి ఎదిగారని అన్నారు. తన వంతుగా లైబ్రరీ కోసం రూ. 10 లక్షలు ఇస్తున్నట్లు ఎమ్మెల్యే సభాముఖంగా తెలిపారు. అనంతరం చంద్రబోస్‌కు ఎమ్మెల్యే శాలువా కప్పి, జ్ఞాపికను అందించి ఘన సన్మానం చేశారు. చివరగా ఆర్‌ఆర్‌ఆర్ సినిమాలో చంద్రబోస్ రాసిన నాటు నాటు పాట పాడి చంద్రబోస్ సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలం ఆపాలి

నవతెలంగాణ -కోల్‌బెల్ట్



సింగరేణి బొగ్గు బ్లాక్‌ల వేలం నిర్ణయాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఆపాలని, లేదంటే 2030 లో సింగరేణి సంస్థ మూసివేతకు గురవుతుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల ప్రైవేటీకరణ ఎంఎంఆర్‌డి చట్టం చేసి బొగ్గు బ్లాకుల వేలం వేయడానికి బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలే కారణమని ఆరోపించారు. సింగరేణి బొగ్గు బ్లాకుల వేలానికి తొలి అడుగులు వేసింది కాంగ్రెస్సేనని 2015లో బీజేపీ ప్రభుత్వం ఎంఎంఆర్‌డి యాక్ట్ తెచ్చి ప్రైవేటీకరణ స్పీడ్ పెంచిందని అన్నారు. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా ఉన్న 60 బొగ్గు బ్లాక్ ల వేలానికి టెండర్లు పిలవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పటికే 10సార్లు 300 బ్లాకులను వేలం వేయడం జరిగిందని వివరించారు. ఈ వేలం వేయడాన్ని నిరసిస్తూ 2015, 2016, 17 కార్మిక సంఘాలు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలకు పిలుపునిచ్చినట్టు గుర్తు చేశారు. పార్లమెంటులో మైనింగ్ యాక్ట్ ప్రవేశపెడితే బీఆర్‌ఎస్ ప్రభుత్వం దానికి మద్దతు తెలిపి ఆ బిల్లును పాస్ చేయించిందని అన్నారు. ఎలాంటి అర్హతలు లేని అరబిందో, అవంతిక కంపెనీలకు గనులను లీజుకు కట్టబెట్టిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వందని మండిపడ్డారు. ఇప్పటికైనా యాజమాన్యం వేలంలో పాల్గొనాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణలోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికి అప్పగించాలని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం సింగరేణి గనులను సింగరేణి సంస్థకే కేటా యించే విధంగా చూడాలని కోరారు. ఏఐటీయూసీ , సిపిఐ ఆధ్వర్యంలో అన్ని పార్టీలు జాక్‌గా ఏర్పడి సింగరేణి సంస్థను కాపాడే విధంగా ఆందోళన పోరా టాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నేడు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏఐటీయూ సీ, సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపడతామని అన్నారు. అంబేద్కర్ సెంటర్ నుండి హనుమాన్ టెంపుల్ మీదుగా జయశంకర్ బొమ్మ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో కార్యక్రమం నిర్వహిస్తామని, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నూకల చంద్రమౌళి, సప్ప కష్ణమూర్తి, తిరుపతి, హైమద్ పాల్గొన్నారు.

దాతలకు సన్మానం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఎస్సీ కాలనీలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో విద్యార్థులకోసం ఎన్‌ఆర్ఐ వెన్నపురెడ్డి విజయ్‌రెడ్డి దూరదర్శినిని గురువారం బహుమతిగా అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు మద్ది మధు ఏకరూప దుస్తులను బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్న తిరుపతి విద్యార్థులకు బూట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై తరపున వారి తల్లిదండ్రులు వెన్నపురెడ్డి సరోజన, రమేష్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. గ్రామంలో ఉన్న పేద,నిరుపేద విద్యార్థులు భవిష్యత్తును బంగారు మయం చేసుకోవాలని అన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గ్రామ పాఠశాలను తమ ఆస్తులుగా భావించి అభివృద్ధికి, విద్యార్థుల ప్రోత్సాహనికి సహకరిస్తున్న దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పాఠశాలను జిల్లాలో ఉన్నతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అనంతరం దాతలను సన్మానించారు. ఉర్దూ మీడియం హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు పీజీహెచ్‌ఎం బి. ప్రకాష్ బాబు ,బి.రాజి రెడ్డి కాంప్లెక్స్ హెడ్ మాస్టర్,సరితా గర్ల్స్ హై షుక్కుల్ హెడ్ మిస్ట్రెస్,కళ్యాణి పి.యస్. హెచ్ .యం సరావత్ సుల్తానా, మల్లేశం, శరత్ మహారాజ్, రాజ్‌కుమార్, సునీత, మహేష్, నరేష్, పసుల శంకర్ నేత, సముదాయ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌టీఏను రద్దు చేయాలి

ప్రధాని మోడీ దిష్టి బొమ్మ దహనం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఎంటీఏను రద్దు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం దేశవ్యాప్త పిలుపులో భాగంగా జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతూకు ప్రవీణ్ కుమార్, ఎంఎస్‌యుఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ... నరేంద్ర మోడీ ప్రభుత్వంలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని అన్నారు. ఈ అంబేద్కర్ సెంటర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు నేరెళ్ల జోసెఫ్ మట్వాడ సురేష్, ప్రశాంత్ రాజేష్, ప్రేమ్, దిలీప్, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

యువైఎప్‌పిఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్



నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య ఆదర్శప్రాయుడని యువైఎప్‌పిఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపుయాదవ్ అన్నారు. గురువారం మండలంలోని ఇప్పలపల్లిలో దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాపు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, విముక్తి పోరాడిన మహనీయుడు కొమురయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం మాట వినపడగానే మొట్ట మొదట గుర్తుకొచ్చే వ్యక్తి దొడ్డి కొమురయ్యనేనని ఆయన పేర్కొన్నారు. దొరల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరుడని, వరంగల్ జిల్లాలో సాధారణ గౌరై కాపరుల కుటుంబంలో జన్మించిన కొమురయ్య తెలంగాణ మహోన్నత ఉద్యమానికి అధ్యుదయ్యాడని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణ త్యాగం చేసి ఉద్యమానికి ఊపిరి పోశారని, వారి ఆశయాలను నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు పంచిక మల్లేష్ యాదవ్, దేవేందర్‌యాదవ్, కోడారి ఓంకార్ యాదవ్, చాగరి నాగరాజు యాదవ్, శ్రీశైలంయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థికి ట్రిబుల్ ఐటీ సీటు

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థిని దుగ్యాల వైష్ణవికి పదవ తరగతిలో 10/10 జీపీఏ సాధించగా ఈ విద్యార్థికి ట్రిబుల్ ఐటీ బాసరలో మొదటి లిస్టులో సీటు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణ కరస్పాండెంట్ శివశంకర్ డైరెక్టర్లు యాదగిరి జగన్‌రెడ్డి తెలిపారు పాఠశాల యాజమాన్యం దుగ్యాల వైష్ణవిని అభినందించింది. విద్యార్థిని తల్లిదండ్రులు దుగ్యాల లక్ష్మణ రావు, వాణి వైష్ణవిని ట్రిబుల్ ఐటీ బాసరలో సీట్ రావడం పట్ల చాలా ఆనందంగా ఉందని తెలిపారు.

స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారుల నియామకం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పదవీకాలం ముగిసిపోవడంతో జిల్లాలోని మండల ప్రజాపరిషత్తులకు ప్రత్యేక అధికారులను నియమిస్తూ గురువారం కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో మండల ప్రజాపరిషత్‌కు ఒక్కో జిల్లాఅధికారిని ప్రత్యేక అధికారిగా నియమించారు. జనగామ మండలానికి మార్కెటింగ్ అధికారి బి.నరేంద్రను, బచ్చన్నపేటకు జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, నర్మెటకు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి సి.శ్రీనివాస్, తరిగొప్పులకు జిల్లా యువజన, క్రీడల అధికారి బి.వెంకట్ రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్‌కు జిల్లాప్రణాళిక అధికారి ఎల్.శ్రీనివాసులు, లింగాలగణపురంకు జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కెఆర్.లత, రఘునాథపల్లికి జిల్లా సహకార శాఖ అధికారి వై.రాజేందర్‌రెడ్డి, చిల్పూర్ కు మైన్స్ అధికారి విజయ్ కుమార్, జఫర్‌గడ్‌కు జిల్లా పశువైద్యాధికారి ఎస్ఎల్.మనోహర్, పాలకుర్తికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి మొగులప్ప, కొడకండ్లకు చేనేత జౌళి శాఖ అధికారి చౌడేశ్వరిని, దేవరుప్పులకు జిల్లా విద్యాశాఖ అధికారి కె.రామును ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆసరా పెన్షన్‌ను అటకెక్కించిన అధికారులు

- అర్హత ఉన్నా పెన్షన్ రావడం లేదని ఆవేదన
- ఎమ్మెల్యే కడియం సారూ.. స్పందించాలని వేడుకోలు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం అందించే ఆసరా పించన్ పథకం కొందరికీ అందడం లేదు. అన్నీ అర్హతలు ఉన్నప్పటికీ కొందరు అధికారులు ఆసరా పెన్షన్ ను అటకెక్కిస్తున్నారు. అన్నీ అర్హతలున్నా ఆసరా పెన్షన్ రావడంలేదని బాధితురాలు గురువారం 'నవతెలంగాణ'తో కుటుంబసభ్యులతో కలిసి మాట్లాడారు. చిల్పూర్ మండలం రాజవరం గ్రామానికి చెందిన గుండెల్లి నరేష్ కష్ణ భార్య గుండెల్లి సాగరిక, పుట్టుకతో వినికిడి సమస్య, మాటల్లో స్పష్టత లేక బాధ పడుతుంది. కాగా వైద్యఆరోగ్య శాఖ అందించే సదరం సర్టిఫికేట్ ద్వారా వైద్య పరీక్ష నిర్ధారణతో మార్చి 2019లో 73శాతం తనకు సమస్య ఉందని, బాధితురాలు సాగరికకు సదరం సర్టిఫికేట్ ఇచ్చిందని భర్త నరేష్ క్రిష్ణ, కుటుంబ సభ్యులు తెలిపారు. అంతేగాకుండా దివంగత జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి చేతులమీదుగా 2022లో ఆసరాపథకం కింద పెన్షన్ రూ. 3016లు మంజూరు చేస్తున్నట్లుగా మంజూరీ పత్రం పొందినట్లు తెలిపారు. తీరా పెన్షన్ తీసుకుందామని పోస్టు తపాలా కార్యాలయంకు వెళితే తన పేరు లేదంటూ చెప్పారన్నారు. పలుమార్లు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు.

కారణమేంటో తెలుసుకుందామని జిల్లా ఉన్నతాధికారులను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేశానని చెప్పారు. అయితే తమ మామ పేరిట భూమి ఉన్నదని తనకు పెన్షన్ రావడం లేదని అధికారులు చెప్పినట్లు బాధితురాలు తెలిపింది. తాము ముగ్గురం అన్నదమ్ములమని, తల్లిదండ్రులతో కలిసి కాకుండా వేరేగా ఉంటున్నామని, తమకు ముగ్గురు సంతానం కలరని అన్నారు. తన భార్యకు పుట్టుకతోనే ఈ ఆరోగ్యసమస్య ఉందని, సదరం సర్టిఫికేట్, ఆసరా పథకం పెన్షన్ మంజూరుపత్రం, గత ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు కార్డు ఉన్నప్పటికీ ఇప్పటికీ ఫించన్ అందడంలేదని, దయతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందించి పెన్షన్ ఇప్పించి, న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు రాయల్ భీమ్

నవతెలంగాణ-జఫర్‌గడ్



జనగామ జిల్లా కేంద్రంలోని మిని స్టేడియంలో గురువారం జరిగిన అండర్-8 జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీలు నిర్వహించగా పోటీలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు జఫర్‌గడ్ మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామానికి చెందిన రడపాక ఆదాం మాదిగ కుమారుడు కుమారుడు రాయల్ భీమ్ 4వ తరగతి విద్యార్థి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రథమ స్థానం పొందిన రాయల్ భీమ్ కు ఉపాధ్యాయులు, జిల్లా అధికారులు అభినందనలు తెలియజేయడం జరిగింది. యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలతమ్మడపల్లి (ఐ)లో నాలుగోతరగతి చదువుతున్న రాయల్ భీమ్, జులై 7న హైదరాబాద్ గచ్చిబౌలిలో నిర్వహించే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొంటారన్నారు.

చిన్న వయసులో క్రీడల పట్ల ఆసక్తిని కనబరిచడం, అన్ని పోటీల్లో మొదటి స్థానం రావడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ రాయల్ భీమ్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

పంట విత్తడానికి ముందే మద్దతు ధర ప్రకటించాలి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



పంట విత్తడానికి ముందే మద్దతు ధర ప్రకటించాలని ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గురువారం డివిజన్ కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహశీల్దార్ విజయ్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగారాపర్తి సోమయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూన్ 19వ తేదీన 14 రకాల పంటలకు మద్దతు ధరల్ని పెంచుతూ చేసిన ప్రకటన అవాస్తవం అన్నారు. రైతులు పండించే కంటే ముందే మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. కనీస మద్దతు ధరల విధానం అమలు చేయనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగాన్ని ఏకంచేసి కేంద్ర ప్రభుత్వంపై కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్ల మల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు లింగనబోయిన కుమార్, దైద రాములమ్మ, వంగపండ్ల సోమయ్య, ఎన్నకూస యాదగిరి, మంద ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఉద్యమం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

- ట్యాంక్‌బండ్‌పై కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేస్తాం
- విగ్రహావిష్కరణలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి







నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలిఅమరుడు దొడ్డి కొమురయ్య ఉద్యమం నేటితరానికి స్ఫూర్తిదాయకమని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డికొమురయ్య విగ్రహాన్నిమంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రజాకార్ల ఆగడాలకు వ్యతిరేకంగా నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధపోరాటంలో అనేకమంది ప్రజలు నేలకొరిగారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ నిర్మూలన, రైతులకు సహకారం ప్రజల అభివృద్ధిని ఆకాంక్షించడమే వారికి అందించే నిజమైననివాళి అన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. హైదరాబాదులోని ట్యాంక్‌బండ్‌పై దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. నల్గొండ, భోనగిరి, జనగామ ప్రాంతం ఉద్యమాలకు నిలయం అన్నారు. ప్రజలు చైతన్యవంతులన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటవీరుల స్ఫూర్తితో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు కృషి చేద్దామన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గొల్ల, కురుమల కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరనున్నట్లు తెలిపారు. గొల్ల కురుమల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. నీతి నిజాయితీకి మారుపేరు కురుమలు అన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమానికి పెద్ద పీటవేసి ప్రజలు అన్నివిధాల అభివృద్ధి దేందుకు కృషి చేస్తున్న అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు ఉద్యమకారుడు పాశం యాదగిరి, గాయని విమలక్క, జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ వేమల్ల సత్యనారాయణ రెడ్డి, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బి.సిద్ధిలింగం, వై.సుధాకర్, కురుమ సంఘంనాయకులు సంపత్, కడకంచి మధు, ఉపేందర్, శ్రీశైలం, మధు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ కలెక్టరేట్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించి న దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ అన్నారు. గురువారం రైతాంగ సా యుధ పోరాట వీరుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్‌లో వర్ధంతి కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జనగాం జిల్లా వాస్తవ్యుడని, ఒక సాధారణ కుటుంబంలో పుట్టిన దొడ్డి కొమురయ్య చేసిన త్యాగాలను, పోరాటాలను ప్రభుత్వం గుర్తించి ఈరోజు రాష్ట్రామంతటా పెద్దఎత్తున కార్యక్రమం చేపట్టిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కురుమ సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతం







నవతెలంగాణ-జనగామ

నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన విద్యాసంస్థల బంద్ గురువారం ప్రశాంతంగా సంపూర్ణంగా జరిగింది. విద్యాసంస్థల ఆయా కళాశాల , పాఠశాలల యాజమాన్యాలు ముందస్తుగానే స్వచ్ఛందంగా తరగతులను నిర్వహించకుండా బంద్ పాటించాయి. బంద్ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యుఐ, టీ జీ వీపీ విద్యార్థి సంఘాల నాయకులు విద్యార్థులు పట్టణంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఏఐఎస్ఎఫ్ ఎన్ఎస్‌ఈ జిల్లా బాధ్యులు ధర్మభిక్షం, అభిగౌడ్, యునాస్, పిట్టల సురేష్‌లు మాట్లాడుతూ నీటి పరీక్ష లీకేజీ వ్యవహారంతో సంబంధం ఉన్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దేశంలో నీట్ పరీక్ష నిర్వాణంలో ఎన్‌టిఏ, కేంద్ర విద్యాశాఖపూర్తిగా విఫలమైందన్నారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకాతవకలు పేపర్ లీకేజీకు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాట మాడకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

విద్యాసంస్థల బంద్‌కు సీపీఎం పూర్తి మద్దతు

స్టేషన్‌ఘన్‌పూర్ : నీట్ పరీక్షను రద్దు చేసి తిరిగి పరీక్షను నిర్వహించాలని లీకేజీపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని, పలు డిమాండ్లతో విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపులో భాగంగా గురువారం విద్యాసంస్థల బంద్‌కు సీపీఎం పూర్తి మద్దతు ప్రకటించిందని మండల కార్యదర్శి మునిగెల రమేష్ తెలిపారు. నీట్ నెట్‌లాంటి ప్రతిష్టాత్మక పరీక్షల పేపర్ లీకేజీకి కారకులైన వారిని శిక్షించాలని డిమాండ్ చేస్తూ గురువారం దేశ వ్యాప్త విద్యా సంస్థల బంద్ ఎన్ఎస్‌యూఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రశాంతంగా ముగిసింది. ఈకార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్‌జానీబాబా, సభ్యులు అఖిల్, మహేష్, శ్రీకాంత్, జావిదు, అవినాష్ , సిరిల్, బన్నీ, చరణ్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉధృతం చేస్తాం









- పేదలకు ఇండ్లు పంపిణీ చేసే వరకు పోరాటం
- సీపీఎంజిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తికోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజాఉద్యమాలను ఉధృతం చేస్తామని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఎం ఆధ్వర్యంలో జనగామ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభకు సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పాల్గొనిమాట్లాడారు. దొరల అణిచివేత, ఆగడాలకు వ్యతిరేకంగా కౌలులేవి రద్దు చేయాలని, కూలిరేట్లు పెంచాలని పేదలకు భూములు పంచాలని దోపిడీ ని నిర్మూలించాలని నాడు సాగినవిరోచత వీరతెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో అనేకమంది అమరులయ్యారన్నా రు. అలాగే విశ్నూర్ దేశముక్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను ఎదిరిస్తూ సాగిన పోరాటంలో విశ్నూర్ దేశముక్ గుండాలు జరిపిన కాల్పులలో ముందు వరుసలో ఉన్న దొడ్డి కొమరయ్య తుపాకీ గుళ్లకు బలయ్యాడన్నారు. కొమరయ్య మరణం తెలంగాణ వ్యాప్తంగా ఊరూరా ప్రతిఘటన పోరాటాలు ఉవ్వెత్తున లేచేయని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది రక్త తర్పణం గావించి పది లక్షల ఎకరాల భూములు పంచి పెట్టిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. కానీ నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ అప్పనంగా ప్రజల ఆస్తులను దోచిపెడుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని పెద్ద కుట్ర జరుగుతుందన్నారు.

దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతుందని, ఆకలి, దారిద్రం, మహిళలపై అత్యాచారాలు, కార్మికుల శ్రమ దోపిడీ రోజురోజుకు తీవ్రతరం అవుతున్నాయన్నారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబెట్టడం కోసం ప్రజలకు రక్షణ నిలవడంకోసం ప్రజలు మేధావులు ప్రజాసంఘాలవాదులు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితోనే జనగామ జిల్లా కేంద్రంలో పేదలకు ఇండ్లు పంచేంతవరకు పోరాటం నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ ఇర్రి అహలియా, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, సుంచు విజయేందర్, పట్టణ కమిటీ సభ్యులు కళ్యాణం లింగం, బాల్న వెంకటమల్లయ్య, మంగ బీరయ్య, పందిళ్ళ కళ్యాణి, నాయకులు కొండ వరలక్ష్మి, కోడూరి భవాని, ఎర్ర రజిత, మున్సిపట్ల జయ, బండ రమాదేవి, మమత, గాడి శివ, సిద్దిరాల ఉపేందర్, ఎండి.మున్నీర్, చీర శీను, దామెర అబ్రహం లింకన్, పశులాది హరీష్, బూడిద సంపత్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట వేగుచుక్క దొడ్డి కొమురయ్య

దేవరుప్పుల : భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉదతం చేస్తామని సిపిఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి అన్నారు.తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో కడవెండి గ్రామంలో దొడ్డి కొమురయ్య స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు . అనంతరం ఏర్పాటు చేసిన సభకు సిపిఐ(ఎం) మండల కార్యదర్శి సింగారపు రమేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి పాల్గొని మాట్లాడారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తూ అప్పనంగా ప్రజల ఆస్తులను దోచిపెడుతుందన్నారు. భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి దాని స్థానంలో మనుధర్మశాస్త్రాన్ని అమలు చేయాలని పెద్ద కుట్ర జరుగుతుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండబెట్టడం కోసం ప్రజలకు రక్షణ నిలవడం కోసం ప్రజలు మేధావులు ప్రజాసంఘాలవాదులు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ఇర్రి హాలియా, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజయేందర్, జోగు ప్రకాష్ సీనియర్ నాయకులు నిత్య నాయక్, మండల నాయకులు ఇంటి వెంకటరెడ్డి పయ్యుల బిక్షపతి, కాసర్ల మాధవరెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న మండల కార్యదర్శి బస్వ రామచంద్రు,శీను ,సుధాకర్ ,కుమార్, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : దొడ్డి కొమురయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం పోరాడుతామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాట్లాడుతూ దున్నేవాడికి భూమి కావాలని, వెట్టిచాకి విముక్తి కోసం, దొరలు జమీందారులు, ఎదిరించి ఎర్రజెండాల నాయకత్వం పోరాడుదాం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో రైతులకు పది లక్షల భూమి పంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోకాట సుధాకర్, ఎస్.కె ఇక్బాల్, నల్ల తీగల శ్రీనివాస్ ,బంగారు చిరంజీవి, సిద్ధం సోమన్న, సాకి నర్సింగ్, తాటికాయల రేణుక, మారేపల్లి బాబు, వెంకటేష్, నల్ల తీగల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : బచ్చన్నపేట మండలం కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య 78 వ వర్ధంతి సందర్భంగా బచ్చన్నపేట సిపిఐ ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి బంటు పాండు మాట్లాడుతూ ఆయన చేసిన పోరాటాలు కొనియాడారు. అలాగే దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమాలకు సిపిఎం బచ్చన్నపేట తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తెలంగాణ తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిసభ సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బెల్లం కొంఢడ వెంకటేష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం బందూకు చేతబట్టి దొరల పెత్తనానికి వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు వదిలిన అమరవీరుడు కొమురయ్య అని కీర్తించారు. నాటి నుండి నేటి వరకు రైతు సంఘం పేరుతోటి పోరాటాలు నడిపి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకానికి మూడువేల గ్రామాలను దొరల నుంచి విముక్తి చేసి ప్రపంచ చరిత్రలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం చెరగని ముద్ర వేసిందని ఆ పోరాట యోధుల వారసత్వం పునికి పుచ్చుకొని ని పోరాటాలు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, సుద్దాల యాదగిరి, రాపల్లి శాంతయ్య, ఉమ్మెత్రలా వెంకటరెడ్డి, దండువుల ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడైన కామ్రేడ్ దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉదతం చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ అన్నారు. తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మునిగెల రమేష్ మాట్లాడుతూ దొరల అణచివేతకు, ఆగడాలకు వ్యతిరేకంగా కౌలులేవి రద్దు చేయాలని, కూలిరేట్లు పెంచాలని పేదలకు భూములు పంచాలని దొర దోపిడీని నిర్మూలనకు సాగిన విరోచిత వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో



విస్నూర్ దేశ్ ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలకు ఎదురొడ్డి సాగిన పోరాటంలో విస్నూర్ దేశ్ ముఖ్ గుండాలు జరిపిన కాల్పులలో ముందు వరుసలో ఉన్న దొడ్డి కొమరయ్య తుపాకీ గుళ్ళకు బలయ్యాడన్నారు. కొమురయ్య మరణం తెలంగాణ వ్యాప్తంగా కొలిమైమండి ఊరూరా ప్రతిఘటన పోరాటాలు ఉవ్వెత్తున లేచాయని, తద్వారాతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రూపుదాల్చుకుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4వేలమంది రక్త తర్పణం గావించి, 10 లక్షల ఎకరాల భూములు పంచి పెట్టిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు.భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి ఆస్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలనే పెద్ద కుట్ర జరుగుతుందన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతుందని ఆకలి, దారిద్ర్యం, మహిళలపై అత్యాచారాలు, కార్మికుల శ్రమ దోపిడీల రోజురోజుకు తీవ్రతరమవుతున్నదని అన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడం కోసం, ప్రజలకు రక్షణగా నిలవడం కోసం ప్రజలు, మేధావులు, ప్రజాసంఘవాదులు దొడ్డి కొమురయ్య పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గట్ల మల్లారెడ్డి, చిలుముల్ల భాస్కర్, దైద రాములమ్మ మంద మహేందర్, నాయకులు వంగపండ్ల సోమయ్య, లింగనబోయిన కుమారస్వామి, వెన్నకూస యాదగిరి, మర్రి రాజు, తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : భూమి కోసం భుక్తి కోసం పోరాడి అమరుడైన దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలను గురువారం తెలంగాణ అమరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మహబూబాబాద్
శుక్రవారం జులై 05, 2024
www.navatelangana.com

మానుకోటకు బీఆర్ఎస్ చేసింది శూన్యం

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ చేసింది శూన్యం అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం మహబూబాబాద్‌లో 25 లక్షల రూపాయలతో 22, 36 వార్డుల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. బీఎస్ గుప్తా కాలనీ, కంకర బోర్డ్ ద వద్ద, ధర్మన్న కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్‌సారథి, 36వ వార్డు కౌన్సిలర్ రెడ్డి ధర్మన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మానుకోట అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, కమిషనర్ నోముల రవీందర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి, 36వ వార్డు కౌన్సిలర్ బి నీరజారెడ్డి ధర్మన్న, డీఈ ఉపేందర్, ఏఈ సురేష్, వైస్ చైర్మన్ వెంకన్న పాల్గొన్నారు.

రామస్ పాఠశాలకు నూతన భవనం

మహబూబాబాద్ పట్టణంలో కంకరపాడులో ఉన్న రామస్ పాఠశాలకు నూతన భవన నిర్మాణానికి కృషి చేస్తా అని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం రామస్ పాఠశాల టెలిఫోన్ క్వార్టర్స్ మున్సిపాలిటీ క్వార్టర్స్‌ను పరిశీలించి ఆయన మాట్లాడారు. స్కూల్ శిథిలావస్థలో ఉన్నదని నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. పాఠశాల పక్కనే ఉన్న బీఎస్ఎన్ఎల్ టవర్స్‌ను వినియోగంలోకి తీసుకురావాలని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సారథి రెడ్డి ఎమ్మెల్యేకి వివరించారు. పక్కనే ఉన్న పాత మున్సిపల్ క్వార్టర్స్ స్థలాన్ని కూడా అభివృద్ధి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మాజీ వార్డు సభ్యుడు ఎగ్బాల్ ఆఫీస్ అన్సారి ఖలీల్ అక్రమ్ రియాజ్ బాబు పెరుగు కుమార్ రేషపల్లి నవీన్ పాల్గొన్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చి దిద్దుతానని, అందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడతామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మెన్ మంగళపల్లి రామచంద్రయ్య అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎక్స్ అఫీషియో మెంబర్, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ అభివద్ధికి ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేయాలని అన్నారు. వార్డుల వారీగా అభివృద్ధి పనులపై పాలకమండలితో చర్చించారు. ఇప్పటికే రూ.62కోట్లతో పనులు ప్రారంభమయ్యాయని, మున్సిపాలిటీ నిధులను ప్రజలకు అవసరమయ్యే రీతిలో ఖర్చు చేసేలా పతి ఒక్క కౌన్సిలర్ కషి చేయాలన్నారు. శానిటేషన్ సిబ్బందిని పెంచేందుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తానన్నారు. తొర్రూరు పట్టణ మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారిని ఆదేశించారు. మున్సిపాలిటీల్లో అధికారుల కొరత ఉన్నదని, ప్రభుత్వానికి సిఫారసు చెసి రెగ్యులర్ అధికారులను నియమించేందుకు సహకరిస్తానని అన్నారు. మున్సిపల్ కమిషనర్ పి శాంతికుమార్, వైస్ చైర్మెన్ జినుగు సురేందర్ రెడ్డి, మున్సిపల్ ఏఈ రంజిత్, కౌన్సిలర్లు భూసాని రాము, తునం రోజా ప్రభుదాస్, తూర్పాటి సంగీత రవి, పేర్ల యమునా జంపా, దారావత్ సునీతజైసింగ్, నరుకుటి గజానంద్, దొంగరి రేవతి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మహార్దశ

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మహర్దశ రాబోతుందని రైతులు సమృద్ధిగా పంటలు పండించి ఆర్థికంగా బలోపేతం కావాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. గురువారం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం తొర్రూర్ ప్రత్యేక మహాజనసభ నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరి పసాదరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా ద్వారా రైతులకు ఎకరాన 15వేల రూపాయలు చొప్పున అందివ్వడం జరుగుతుందని అన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల వెన్నంటే ఉంటారని అన్నారు ఇది రైతు ప్రభుత్వమని రైతులకు అన్ని రకాల పంటలు పండిస్తూ ఆర్థికంగా బలోపేతం అయ్యేలా సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం పీఏసీఎస్ చైర్మన్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ సొసైటీ పరిధిలోని రైతులకు అత్యధికంగా రుణాలు అందించి జిల్లాలోనే మొదటి స్థానంలో తొర్రూర్ సొసైటీ ఉందని అన్నారు. రైతులకు ఎరువుల విషయంలో సమస్యలు తలెత్తకుండా చూశామన్నారు. జెడ్పీఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యు, డీసీఓ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయ అధికారి మురళీమోహన్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శీను బాబు ఇన్చార్జి సీఈవో సంతోష్ సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చేరేలా కృషి చేయాలి

నవతెలంగాణ-గార్ల

ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాల తదితర సౌకర్యాలను గ్రామాలలో వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు అధికంగా చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు సూచించారు. మండలంలోని మద్దివంచ పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ప్రతిరోజు ఉపాధ్యాయుల బృందం ఆయా గ్రామాల్లో సందర్శించి విద్యార్థుల తల్లిదండ్రులను, గ్రామంలోని పెద్దలను కలిసి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరేలా ప్రోత్సహించాలని సూచించారు. పదవ తరగతి ఫలితాలపై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటినుంచే అధిక ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



కబ్జా అవుతున్న క్రీడా స్థలాన్ని కాపాడాలి

నవతెలంగాణ-గార్ల



గార్ల మండల కేంద్రంలో కబ్జాకు గురైన క్రీడా స్థలాన్ని సర్వే చేసి కబ్జా నుండి కాపాడి క్రీడా కారుల కు కేటాయించాలని ఎంపీపీ బట్టు నాగరాజు రెవెన్యూ అధికారులను కోరారు. గార్ల పట్టణ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిని కబ్జా నుండి కాపాడాలని గార్ల పట్టణ క్రీడాకారుల సంఘం అధ్వర్యంలో గురువారం తహసీల్దార్ రవీందర్ కు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ భూమి ఆక్రమణతో వలన క్రీడ కారు లకు సరైన ఆట స్థలం లేక అత్యంత ప్రతిభ కలిగిన క్రీడ కారులు జాతీయ, రాష్ట్ర స్దాయి క్రీడ లకు ప్రాతినిధ్యం వహించ లేక పోతున్నారని అన్నారు. తక్షణమే కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని సర్వే చేసి క్రీడ స్థలానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్య నాగేశ్వరరావు, శీలం శెట్టి ప్రవీణ్ కుమార్, క్రీడ కారులు శ్రీకాంత్,శ్రీను, నవనీత్,నగేష్, వంశీ,రాకేష్,సాయి తదితరులు ఉన్నారు.

సాయుధ పోరాట వేగుచుక్క దొడ్డి కొమరయ్య : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

తెలంగాణ రైతంగ సాయుధ పోరాట స్ఫూర్తి కలిగించిన పోరాట వేగుచుక్క కామ్రేడ్ దొడ్డి కొమరయ్య అమరత్వం స్ఫూర్తితో ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఉద్యమించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారి రవికుమార్ పిలుపునిచ్చారు. గురువారం కేసముద్రం మండల కేంద్రంలో హరిహర గార్డెన్లో సిపిఎం రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా పార్టీ జెండాను ఆ పార్టీ సీనియర్ నాయకులు బొబ్బాల యాకూబ్ రెడ్డి ఆవిష్కరిం చారు. అమరులతోపాటు, దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా నాయకులు మార్తినేని పాపారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో బండారి రవికుమార్



పాల్గొని మాట్లాడారు. దొడ్డి కొమరయ్య స్ఫూరితో కార్యకర్తలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహబూబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ... దేశంలో పెరుగుతున్న ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై తమ పార్టీ అనేక ఆందోళన పోరాటాలు నిర్వహిస్తున్నదన్నారు. కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చి గత పది సంవత్సరాలుగా ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందన్నారు. జీఎస్టి, పెద్ద నోట్ల రద్దు, ధరల పెరుగుదల, రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, కార్మిక వ్యతిరేక చట్టాల వల్ల దేశంలో బీజేపీ బలం తగ్గిందన్నారు. రాజ్యాంగాన్ని మార్చే కుట్ర పన్నుతోందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. మానుకోట జిల్లా అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని, ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు చేయలేదన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ ఏర్పాటులో కేంద్ర బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. గ్రానైట్ అనుబంధ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని అన్నారు. తులారం ప్రాజెక్టు, ఆకేరు, మున్నేరు, పాలేరు వాగులు ఉన్నప్పటికీ సరైన ప్రణాళిక లేక ఉపయోగపడ్డేదన్నారు. గిరిజన యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. పోడు రైతులకు, పేదల గుడిసెలకు పట్టాలివ్వాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేపట్టే ఉద్యమాలకు ప్రభుత్వాలే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునుగంటి రాజన్న, సువర్ణపు సోమయ్య ,అలవాల వీరయ్య, జిల్లా నాయకులు మండ రాజన్న, కందునూరి శ్రీనివాస్, సమ్మెట రాజమౌళి, కుంట ఉపేందర్, గాడిపల్లి ప్రేమ, కుర్ర మహేష్, గునిగంటి మోహన్ ,హరినాయక్, బొల్లం అశోక్, దుడ్డెల రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రైతాంగ పోరాట అగ్నికణి దొడ్డి కొమురయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అగ్నికణం దొడ్డి కొమురయ్య అని జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు పయ్యావుల మల్లయ్య అన్నారు. తెలంగాణ రైతాంగం పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని గురువారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్లో జీఎంపీఎస్, కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పయ్యావుల మల్లయ్య, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చీర అశోక్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు నైజాం తూటాలకు నేలరాలిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అన్నారు. తెలంగాణలో నిజాం విరంకుశ పాలన నుండి విముక్తి పొందడానికి అలుపెరుగని పోరాటం చేసిన మహావీరుడు అని కొనియాడారు. జనగామ జిల్లా కడవెండి గ్రామంలో పుట్టిన దొడ్డి కొమురయ్య ఈ పోరాటం ద్వారా ప్రపం చవ్యాప్తంగా గుర్తింపు పొందారని అన్నారు. ప్రపంచ గ్రంథాలయంలో కూడా తెలంగాణ సాయుధ పోరాట పాఠ్యాంశాలు దొడ్డి కొమరయ్య చరిత్ర పాఠ్యాంశాలుగా ఉందని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీ పుస్తకాలలో దొడ్డి కొమురయ్య పాఠ్యాంశాన్ని చేర్చాలని డిమాండ్ చేశారు. మహానుభావుల వర్ధంతి, జయంతులను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని కోరారు. జిల్లా కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు అమ్మడగాని రఘు, రాకేష్ యాదవ్, గాండ్ల యాదగిరి, మధుగిరి మల్లయ్య, మంగ ప్రభాకర్, వెంకట్ యాదవ్, ఎర్ర శ్రీను, ఎడ్ల శ్రీను, కుమారస్వామి, వెంకన్న, కళ్యాణ్ పాల్గొన్నారు.

తొర్రూరు : తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూర్ కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జీఎంపీఎస్ మండల నాయకులు బొమ్మరబోయిన వెంకన్న అధ్యక్షతన వర్ధంతి సభ జరిగింది. బొల్లం అశోక్ పాల్గొని మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం గురించి ప్రభుత్వమే సెమినార్లు, సదస్సులు నిర్వహించి యువత దష్టికి తీసుకెళ్లాలని అన్నారు. నాయకులు సర్వి నాగరాజు, ఎర్రబోయిన సంతోష్, రామకష్ణ, శ్రీను, స్వామి,బొల్లు మురళి, పల్లె సోమయ్య, యాకయ్య, వెంకన్న, సురబోయిన వీరన్న, బోల్లు రాములు, కొల్లూరి యాకయ్య, ఎల్లయ్య, రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

గార్ల: దొడ్డి కొమరయ్య పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇమ్మడి గోవింద్ అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని స్థానిక మంగపతిరావు భవనం లో గొర్రెల మేకల పెంపకం దార్ల సంఘం, సీపీఐ(ఎం) ప్రజా సంఘాల అధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ¬సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, నాయకులు విపి వెంకటేశ్వర్లు, ఎ వీరాస్వామి, ఎ సత్యవతి, కె రామకృష్ణ, టి నాగేశ్వరరావు, టి రమా, మౌనిక, నాగరాజు ఉన్నారు.

ఇనుగుర్తి : మండలంలోని చిన్నముప్పారం గ్రామంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి వేడుకలు యాదవ్ యంగ్ స్టార్ యూత్ అధ్యక్షులు బోళ్ల అనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్, చిన్నాల కట్టయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ గుండ వెంకన్న, జీఎంపీఎస్ మండల అధ్యక్షుడు చిన్నాల కట్టమలు, మాజీ అధ్యక్షుడు సూరబోయిన యకన్న, నర్ర ఉమేష్, నామాల మహేష్ ,కట్ల అనిల్, రాజు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి :తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతి, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ యువజన సంఘం, యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు పప్పుల వెంకన్న, జీఎంపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోల్లం అశోక్, తెలుగు కవి శీలం రాజిరెడ్డి, వద్దిరాజు వెంకన్న, బొబ్బిలి మహేందర్ రెడ్డి, చిన్నాల కటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో కురుమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యార ముత్తయ్య ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. గొల్లకురుమలు కుండే ఐలయ్య, కంచ వీరయ్య, బుర్రి ఐలయ్య, కుండెడ యాక స్వామి, కుండె రతన్ కుమార్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో

తొర్రూరు : దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధిద్దామని సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. తొర్రూర్ పూలే విగ్రహం వద్ద దొడ్డి కొము రయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సిపిఐఎంల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, నాయకులు గజ్జి యాకయ్య, సంపత్, ఐఎఫ్టియు నాయకులు అర్వపల్లి వెంకన్న, వెంకన్న, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : బయ్యారం మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద దొడ్డి కొమరయ్య వర్ధంతిని గురువారం సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంద మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి జగ్గన్న, మండల కార్యదర్శి బిల్లకంటి సూర్యం పాల్గొని మాట్లాడారు. ప్రజా హక్కుల సాధనకు కార్మికులు, రైతులు ప్రజలు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. డివిజన్ నాయకులు ఉమ్మగాని సత్యం, టౌన్ కమిటీ సభ్యులు బత్తుల ధనంజయ, గుర్రం పూర్ణ, చిన్నం రమేష్, జల్లి వెంకన్న, మేకపోతుల శ్రీను, ఎస్.కే జానీ, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దంతాలపల్లి : మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య ఆశయాలు సాధిద్దామని సీపీఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న అన్నారు. దంతాలపల్లి మండల కేంద్రంలో గురువారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐఎంల్ మాస్ లైన్ తొర్రూర్ డివిజన్ నాయ కులు ఉడుగుల రాములు, తొర్రూర్ సంముక్త మండలాల సహాయ కార్యదర్శి సెగ్గం యాకన్న, నాయకులు ఎరుగొండ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని సిపిఐఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపందా మహబూబా బాద్ జిల్లా కార్యదర్శి పాయం చంద్రన్న అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని గురువారం అంబేద్కర్ విగ్రహం వద్ద దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలేసి నివాళులర్పించారు. సీపీఐఎంల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి నాయకులు పూనం ప్రభాకర్, మలుకూరి జగ్గన్న, బిళ్ళ కంటి సూర్యం, డివిజన్ నాయకులు ఉమా గాని సత్యం, కే భాస్కర్ రెడ్డి, ఫైండ్ల యాకయ్య,ఈరెల్లి మల్లేష పాల్గొన్నారు.







విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-మహబూబాబాద్

నీట్ పరీక్ష పత్రాల లీకేజీకి నిరసనగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, వీజేఎస్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యా సంస్థల బంద్ సక్సెస్ అయింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెలుగు శ్రావణ్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు చరణ్ గౌడ్, వీజేఎస్ జిల్లా కన్వీనర్ ఇరుగు మనోజ్, ఏఐవైఎఫ్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడారు. కేంద్రంలో లక్షల రూపాయలకు నీట్ పరీక్ష పత్రాలు లీకేజి చేసి 24 లక్షల మంది జీవితాలతో ఎన్టీఏ ఏజెన్సీ చెలగాటమాడిందని అన్నాఠు. దేశవ్యాప్త ఆందోళనలు జరిగినా దేశ ప్రధాని ఇప్పటి వరకు స్పందించలేదని విమర్శించారు ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి మార్చాలని అన్నారు. పేపర్ లికేజీలు చేస్తున్న నీట్ కోచింగ్ సెంటర్ల అమనుమతులు రద్దు చేసి పేపర్ లీకేజీకి పాల్పడిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని అన్నారు. ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షుడు బల్లేం చంటి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు రాకేష్, హస్మ, చందు, వికాస్, మహేష్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు : నీట్, నెట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ విద్యాసంఘాల ఆధ్వర్యంలో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. చిన్నగూడూరు మండల కేంద్రం తో పాటు వివిధ గ్రామాలలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు స్వచ్ఛందంగా మూసివేశారు. ప్రభుత్వ పాఠశాలలు మాత్రం యధావిధిగా కొనసాగించడంతో ఎస్ఎఫ్ఐ నాయకులు పాఠశాలలకు వెళ్లి మూయించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు మాట్లాడుతూ నీట్ పరీక్షలు నిర్వహించే ఎన్టిఏను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



గార్ల: నీట్ పేపర్ లీకేజిపై సుప్రీంకోర్టు జడ్జితో సమగ్ర విచారణ జరిపించి బాధ్యులను కఠినంగా శిక్షించాలని వామపక్ష విద్యార్థి సంఘాల జిల్లా నాయకులు యం లోకేష్, సూర్య ప్రకాష్,బి. మధు డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ పై సమగ్ర విచారణ చేపట్టాలని గురువారం దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు తలపెట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయింది. మండల కేంద్రంలో పలు విద్యా సంస్థలను ఎఐఎస్ ఎఫ్, ఎస్ఎఫ్ ఐ, పిడిఎస్‌యు అధ్వర్యంలో బంద్ చేసి ప్రదర్శన నిర్వహించారు. వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ఉదయ్, ప్రణయ్, సింహాద్రి, రాజేష్ పాల్గొన్నారు.

బయ్యారం : విద్యార్థి యువజన సంఘాల ఐక్యకార్యచరణ కమిటీ పిలుపులో భాగంగా గురువారం మండల కేంద్రంలో పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు బంద్‌ను విజయవంతం చేశాయి. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ మాట్లాడుతూ.. ఇప్పటికైనా నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (నీట్) చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని అన్నారు. నాయకులు మహేందర్, ప్రసాద్, అఖిల్, హేమంత్, జైపాల్, సతీష్, సంతోష్, ప్రశాంత్, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : యూజీసీ నీట్ పేపర్ లీకేజ్ పై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని కోరుతూ మండలంలో ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నాగెల్లి సుధీర్‌బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వం, ప్రైవేటు పాఠశాలల బంద్ పాటించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలలను గురువారం ఎన్ఎస్‌విఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, పిడిఎస్ఓ, ఎస్ఎస్‌యుఐ,తదితర విద్యార్థి సంఘాలు నేతలతో కలిసి బంద్ పాటించారు. జిల్లా యూత్ కార్యదర్శి చరణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నాల కట్టయ్య, సహా కార్యదర్శి కొట్టం రాము, మండల నాయకులు కొనతం ప్రభాకర్, తుమ్మడపల్లి రాకేష్, తదితరులు పాల్గొన్నారు.







మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా డాక్టర్ ఎం కృష్ణమూర్తి

నవతెలంగాణ- మరిపెడ

మరిపెడ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా డాక్టర్ ఎం కృష్ణమూర్తి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఎంపీపీ పదవి కాలం ముగిసిపోవడంతో మండల పరిషత్ అధికారాలను అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించడంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మరిపెడ ఇన్‌చార్జి ఎంపీడీవో మూర్తి రామారావు, మాజీ ఎంపీపీ గుగులోత్‌అరుణ రాంబాబు, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.



22న దాశరథి శత జయంతి ఉత్సవాలు

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీల పిలుపు

నవతెలంగాణ-మహబూబాబాద్

నా తెలంగాణ కోటిరతణాలవీణ అని గర్వంగా ప్రకటించి, తెలంగాణ ఉద్యమానికి ప్రేరణనందించిన కవి దాశరథి కృష్ణమాచార్యులు శతజయంతి ఉత్సవాలను 22న నిర్వహిస్తున్నారని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ, కవి, రచయిత గాయకుడు దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు కోరారు. మహబూబాబాద్ లోని ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు క్యాంపుకార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దాశరథి శత జయంతి ఉత్సవాల ప్రారంభసభను ఈనెల 22న మహబూబాబాద్‌లో ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ ఉత్సవాల్లో అన్నిరంగాల, రాజకీయపక్షాల ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బిఆర్ఎస్ బిఆర్ఎస్ నాయకులు మంగళంపెల్లి కన్నా, వార్డు కౌన్సిలర్ ఎడ్ల వేణుమాధవ్, రచయితలు పాల్గొన్నారు.

ఘనంగా ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-తొర్రూరు

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను గురువారం తొర్రూరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో రక్తదాన శిబిరం నిర్వహించి 60 యూనిట్ల రక్తాన్ని రెడ్ క్రాస్ సొసైటీ వారికి అందించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, జెడ్పీటీసీ, జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి నల్లమాస ప్రమోద్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, కౌన్సిలర్ ఏన్నమనేని శ్రీనివాసరావు, నాయకులు ధరావత్ జై సింగ్, కర్నె నాగరాజు, వీరభద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

కిడ్స్ రాష్ట్రస్థాయి పోటీలకు 15 మంది ఎంపిక

నవతెలంగాణ-మహబూబాబాద్

రాష్ట్రస్థాయిలో ఈనెల 7వ తేదీన గచ్చిబౌలిలోని గోపీచంద్ అకాడమీలో జరిగే కిడ్స్ అథ్లెటిక్ పోటీలకు 15మంది ఎంపికైనట్లు అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి భాస నాగమణి తెలిపారు. గురువా రం మానుకోటలో ఎన్టీఆర్ స్టేడియంలో ఎంపికలు నిర్వహించారు. పోటీ లకు క్రీడాకారులను తీసుకొచ్చిన పీఈటీలను తల్లిదండ్రులను అభినం దించారు.

అవగాహన కలిగి ఉండాలి : ఎస్సై

నవతెలంగాణ-తొర్రూరు

కొత్త చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై కూచిపూడి జగదీష్ అన్నారు.గురువారం స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్సు లేకున్నా, నిబంధనలు పాటించకున్నా, ప్రమాదాలు చేసి తప్పించుకుపోయినా వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ప్రతి వాహనదారుడు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు, ఆటో డ్రైవర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన మండల ప్రత్యేక అధికారులు

నవతెలంగాణ-పర్వతగిరి



పర్వతగిరి ప్రత్యేక అధికారిగా వరంగల్ డిసిఓ సంజీవరెడ్డి గురువారం మండల ప్రత్యేక అధి కారిగా భాధ్యతలు స్వీక రించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ శంకర్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది సాదారంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ టి.వెంకటస్వామి, ఏఓ ప్రశాంత్‌కుమార్, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏపీఓ సుశీల్‌కుమార్ పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వర్ధన్నపేట మండల ప్రత్యేక అధికారిగా వ్యవసాయ శాఖ ఏడి సురేష్ గురువారం భాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట రమణ, ఎంపీఓ ధనలక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

స్వామి వివేకానంద వర్థంతి

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మండల కేంద్రంలో గురువారం స్వామి వివేకానంద 122వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూళ్ల కుమారస్వామి, అత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, సీనియర్ నాయకులు సిలువేరు కుమారస్వామి, జన్ను రాములు, మండల యూత్ పోనుగోటి చందర్‌రావు, మైనాల శ్యామలరావు, కొండేటి సంపత్, పిట్టల రాజు, కంజర్ల రవీందర్, మద్ధిశెట్టి లక్ష్మణ్, పట్టణ యూత్ తిరుపతి, సురేష్, అయిత ఎల్లయ్య, గబ్బేట బాబు తదితరులు పాల్గొన్నారు.



కల్లెడలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని కల్లెడలో గురువారం వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో మహిళా సంఘాల సభ్యులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్, ఏపిఓ సుశీల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మాధవుడు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవన నిర్మాణానికి భూమిపూజ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని తురుకల సోమారం గ్రామంలో గురువారం గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి మాజీ ఎంపిటిసి లావుడ్యా సరోజన భూమి పూజ చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మమత, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బానోత్ భాస్కర్,మైనార్టీ సెల్ నాయకులు ఎస్కే అక్బర్ పాషా, ఎస్సీ సెల్ మండల నాయకులు లచ్చునాయక్, చల్లా వెంకన్న, మాజీ ఎంపీటీసీ మహ్మద్అలీ, నాయకులు వేమూనూరి సదానందం, వడ్లకొండ శ్రీనివాస్‌గౌడ్, ఎండీ షఫీక్, యాకనారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీపీ సోమలక్ష్మికి ఘన సన్మానం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో గురువారం ఎంపీటీసీ చొప్పరి సోమలక్ష్మి ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా దమ్మన్నపేట గ్రామ ప్రజలు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ ఈ కార్యక్రమం లో బాగంగా పంచాయతీ కార్యదర్శి జ్యోతిలత అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెడ్మాస్టర్ భూక్య రమేష్‌నాయక్ ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్ బండి రమేష్ వెటర్నరీ డాక్టర్ భూక్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ బస్సు సర్వీస్‌ను పెద్దకొర్పోల్ మీదుగా నడపాలి

నవతెలంగాణ-నెక్కొండ



మహబూబాబాద్ డిపో నుండి కొత్తగా వేములవాడ పుణ్యక్షేత్రానికి బస్సు సర్వీసును ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని సామాజిక జాతీయ భావం ఉద్యమ నేత తెలంగాణ శ్రీనివాస్ నాయక్ కొనియాడారు. శ్రీనివాస్‌నాయక్ గురువారం విలేక రులతో మాట్లాడుతూ ఈ బస్సు సర్వీసు అలం కాని పేట మీదుగా ఉదయం వెళుతుందని, తిరుగు ప్రయాణంలో సాయంత్రం వయా పెద్దకొర్పోల్ మీదుగా వచ్చేలా చూడాలని డీఎంకు విజ్ఞప్తి చేస్తున్నట్లు చెప్పారు. నిత్యం రాకపోకలను కొనసాగిస్తున్న పెద్దకొర్పోల్ మీదుగా బస్సు సర్వీసును నడిపితే పలు గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం అందుబాటులోకి వస్తుందని డీఎం పరిశీలించి బస్సు సర్వీసు ప్రజలకు అందేలా చూడాలని కోరారు.

భూ కబ్జాదారుల నుంచి రక్షించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

తమకు తాతల కాలం నుండి వంశపారపర్యంగా సంక్రమించిన భూమిని భూ కబ్జాదారులు ఆక్రమిస్తున్నారని జిల్లా అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు. గురువారం కాశిబుగ్గలో ఏర్పాటు చేసిన సమావేశంలో బాధితులు నీలారపు రంజిత్ కుమార్ మాట్లాడుతూ తమ తాత నీలారపు నర్సయ్యకు ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని కోటిలింగాల గుడి ప్రాంతంలో (గీసుకొండ మండలం గొర్రెకుంట శివారులో) సర్వే నెంబర్ 132/ఏ లో 5ఎకరాల 10గుంటల భూమి స్వయం సంపాదన అని తెలిపారు. ఆ భూమి మా తాత నుండి తమ తండ్రి నీలారపు లక్ష్మీనారాయణకు తన తండ్రి నుండి నాకు (నీలారపు రంజిత్)కు సంక్రమించిందన్నారు. 1954నుండి ఇప్పటి వరకు ఆ భూమికి తాము ఏకైక పట్టాదారులమని, ఇందులో నుండి గజం భూమి కూడా ఎవరికి విక్రయించలేదన్నారు. ఈ భూమిపై కన్నేసిన భూమాఫియా గ్యాంగ్‌కాశెట్టి వీరస్వామి, రామ సంతోష్, జంగం రాజేందర్, చంద్రమౌళి, తదితరులు తప్పుడు సర్వే నెంబర్ పత్రాలతో మాభూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. గతంలో వీరు తమ భూమిని ఆక్రమించాలని ప్రయత్నించగా తాము పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా వారిపై క్రిమినల్ కేసు నమోదై, జిల్లా కోర్టులో శిక్ష పడిందన్నారు. అయినప్పటికీ మరోసారి తమ భూమిని ఆక్రమించాలని చూస్తున్నారని జిల్లా అధికారులు జోక్యం చేసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



ప్రైవేట్ ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి పొన్నం

నవతెలంగాణ-ఎలకతుర్తి

మండల కేంద్రంలో ఆర్ఎంపీ డాక్టర్ గొల్లెపోగు రమేష్‌బాబు ఆధ్వర్యంలో హనుమకొండ డాక్టర్లచే, నూతనంగా ఏర్పాటు చేసిన ట్రైమ్స్ హాస్పిటల్‌ను రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లకు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. హాస్పిటల్ ప్రారంభోత్సవం అనంతరం డాక్టర్ ద్వారా వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

సీఐని సస్పెండ్ చేయాలని దళిత సంఘాల రాస్తారోకో

నవతెలంగాణ-నల్లబెల్లి



ఖమ్మం జిల్లా అశ్వరావుపేట ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ మూడు రోజుల క్రితం మహబూబాబాద్‌లో పురుగుల మందు తాగి ఆత్మ హత్యయత్నానికి పాల్పడగా హైదరాబాదులోని యశోద హాస్పిటల్‌లో చావుతో పోరాడుతున్నాడని, తన స్థితికి కారణమైన అక్కడి సీఐ జితేందర్‌రెడ్డిని ఇతర సిబ్బందిని తక్షణమే సస్పెండ్ చేసి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టం నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నారక్కపేట గ్రామ దళిత సంఘ నాయకులు జాతీయ రహదారిపై గురువారం రాస్తారోకో ధర్నా చేశారు. పోలీస్ వ్యవస్థలో దళిత అధికారుల పట్ల వేధింపులు వివక్షతలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత అధికారులకు సరైన పోస్టింగులు కూడా ఇవ్వడం లేదని, ఒకవేళ ఇచ్చినా అశ్వరావుపేట పరిస్థితిలే ఉంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సీఐ జితేందర్‌రెడ్డిని సస్పెండ్ చేయకపోతే రాష్ట్రవ్యాప్త నిరసనలకు దిగుతామని దళిత సంఘ నాయకులు, దళిత కాలనీవాసులు హెచ్చరించారు.

8, 9తేదీల్లో కేవీపీఎస్ జిల్లా శిక్షణా తరగతులు

- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



ఈ నెల 8, 9 తేదీల్లో నగరంలో జరుగుతున్న కేవీపీఎస్ వరంగల్ జిల్లా సామాజిక శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కేవీపీఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్ పిలుపునిచ్చారు. గురువారం ఖిలా వరంగల్ పెట్రోల్ పంప్ సమీపంలోని అంబేద్కర్‌నగర్‌లో ఆవుల ఉదయ్ అధ్యక్షతన శిక్షణ తరగతుల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆరూరి కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దళితులకు అన్యాయం చేసేందుకు కుట్రలు పన్నుతుందని, అందులో భాగంగానే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని రద్దు చేసేందుకు కుట్ర పన్నుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు ఊసిల్ల కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దళిత గిరిజనులపై అనేక దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మతోన్మాదుల వల్ల దేశ సమైక్యతకు భారత రాజ్యాంగానికి ప్రమాదం పొంచి ఉందన్నారు. భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రక్షించుకోవడానికి దేశంలో వేల సంవత్సరాలుగా నెలకొని ఉన్న కుల వ్యవస్థను దాన్ని బలపరుస్తున్న చతుర్వర్ణ వ్యవస్థను సమూలంగా నాశనం చేయడానికి కుల నిర్మూలన దిశగా భారతదేశం పయనించడానికి సమగ్ర అవగాహన కల్పించడానికి కెవిపిఎస్ చైతన్య తరగతులు దోహదం చేస్తాయన్నారు. కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు మైదం అరుణ్ మిత్ర, గాదే రాజు, గాదె నాగరాజు, నల్గొండ రాధా, నలిగంటి ఆదాం, వినయ్, ప్రవీణ్, రాజు, విజయ్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం

నవతెలంగాణ-తాడ్వాయి



ములుగు జిల్లా తాడ్వాయి మండలం పంబాపూర్ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి, ఇటీవల బదిలీపై ఇదే మండలానికి చెందిన కాలుపల్లి ప్రాథమిక పాఠశాలకు వెళ్లిన చింత సతీష్‌కు గురువారం ఉపాధ్యాయులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాటాపూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజేష్, యూటీఎఫ్ మండలాధ్యక్షుడు సుతారి పాపారావు పాల్గొని మాట్లాడారు. గత కొన్ని సంవత్సరాలుగా పంబాపూర్ ప్రాథమిక పాఠశాలలో పనిచేసిన చింత సతీష్ సేవలను కొనియాడారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల నమోదు విషయంలో సందీప్ బాధ్యతగా విధులు నిర్వహించారని కొనియాడారు. తోటి ఉపాధ్యాయులతో జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు, మాజీ సర్పంచ్ ఎల్లబోయిన జానకి రాంబాబు, మాజీ సర్పంచ్ ఆర్రెం కష్ణ, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం రాజేష్, ఉపాధ్యాయులు హనుమంత్, సుతారి పాపారావు, గ్రామస్తులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు మంకిడి మంజుల, ఉపాధ్యాయులు నాలి సమ్మయ్య, తోలెం రవికుమార్, అంగన్వాడి టీచర్ చంద్రకళ పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి



వర్ధన్నపేట మండల కేంద్రంలో గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ కోమండ్ల ఏలేందర్‌రెడ్డి, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, సీనియర్ నాయకులు కుమారస్వామి, మాజీ సర్పంచ్ లు జన్ను రాములు, గుగులోతు గోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్, మండల యూత్ పోనుగోటి చందర్‌రావు, కొండేటి సంపత్, రాజు, పిట్టల రాజు, కంజర్ల రవీందర్, లక్ష్మణ్, పట్టణ యూత్ తిరుపతి సురేష్, శ్యామలరావు, ఎల్లయ్య, కంజర్ల మహేష్, వేణు, బుచ్చిబాబు, బాబు పాల్గొన్నారు.

పర్వతగిరి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఏడుదొడ్ల జితేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ మేడిశెట్టి రాములు ఆధ్వర్యంలో గురువారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి పండ్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పర్వతాల శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పర్వత గిరి సొసైటీ చైర్మన్ మనోజ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్‌లు చింతపట్ల సోమేశ్వర్ రావు, ఆమడగాని రాజుయాదవ్, ఏర్పుల శ్రీనివాస్, తౌటి దేవేందర్ చౌటపల్లి సొసైటీ మాజీ చైర్మన్ గంధం బాలరాజు, కరిమిళ్ల దుర్గారావు పాల్గొన్నారు.

రాయపర్తి : ప్రజల కష్టాలను తెలిసిన ప్రజా నాయకుడు రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం ఎర్రబెల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎర్రబెల్లి పదవిలేని పాలకుడు అని అనునిత్యం ప్రజల కష్టాలను తీర్చే మహానుభావుడు అని కొనియాడారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల ఉపధ్యక్షుడు పోగులకొండ వేణు, బీఆర్ఎస్ మండల పార్టీ యూత్ నాయకుడు ఉబ్బని సింహాద్రి, కుంట మధు తదితరులు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారుల వల్ల పంట పొలాల్లో

కనుమరగవుతున్న దారులు, కాల్వలు

సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్

నవతెలంగాణ-ములుగు



రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రహరీ గోడలు నిర్మిస్తూ చుట్టుపక్క రైతులకు దారి లేకుండా చేస్తున్నారనీ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రేమ్‌నగర్, జంగాలపల్లి, వెంకటాపూర్ మండల కేంద్రంలో స్థిరాస్తి వ్యాపారులు నిర్మిస్తున్న ప్రహరీ గోడలను సీపీఐ బందం గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ, స్థిరాస్తి వ్యాపారాల పేరుతోని కొంతమంది వ్యాపారులు భూములు కొనుగోలు చేసి ఆ భూముల చుట్టూ ప్రహరీ గోడలు నిర్మిస్తుండటంతో చుట్టుపక్కల ప్రాంతాల రైతుల పంట పొలాలకు వెళ్లే దారులు, పంట పొలాల్లో కాల్వలు కనుమగవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయంపై రెవెన్యూ, పంచాయతీ అధికారులు, వెంటనే దష్టి సారించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా నాయకులు ఇంజం కొమురయ్య, ముత్యాల రాజు, బోడ రమేష్ పాల్గొన్నారు.

జెడ్పీటీసీ,ఎంపీపీలకు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-ఐనవోలు



మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మార్నెని మధుమతి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఐనవోలు మండల పరిషత్ ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీల,కో ఆప్షన్‌ల ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమ నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్‌రావు హాజరై మాట్లాడారు. పదవీకాలం పూర్తయిన వారి సేవలను కొనియాడుతూ ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు, కో ఆప్షన్ సభ్యులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. 5 ఏళ్ల పాటు ప్రజలతో మమేకమై సేవ చేసి పదవి ముగియడంతో ప్రజలకు దూరంగా ఉండాల్సిన అవసరం లేదని ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు అధికారుల దష్టికి తీసుకెళ్తు సమస్యలు పరిష్కారం అయ్యేలాకషి చేయాలన్నారు. భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అధిరోహించి అంచలంచెలుగా ఎదిగి ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఉద్యోగుల ఆత్మీయత మరువలేనిది

వరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి

జిల్లా ప్రజాపరిషత్ ఆత్మీయ వీడ్కోలు సమావేశం..

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ గ్రామీణ జిల్లా ప్రజా పరిషత్ పాలకవర్గం పదవీకాలం గురువారంతో ముగుస్తున్నందున జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ వీడ్కోలు సమావేశంలో వరంగల్ జెడ్పీ చెర్‌పర్సన్ గండ్ర జ్యోతి, జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు. ఆమెకు సీఈవో, జెడ్పీ సిబ్బంది పూలమాలలు వేసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ 2019-2024 సంవత్సరంలో వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ ఆవిర్భవించిన నేపథ్యంలో 2018పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం ఎన్నికలు నిర్వహించి మొదటి పాలకవర్గంగా అధ్యక్ష, ఉపాధ్యక్షుడితో పాటు ఐదుగురు జిల్లా ప్రాదేశిక సభ్యులు, ఇద్దరు కోఆప్షన్స్ సభ్యులు కలుపుకొని మొత్తం 9మంది సభ్యులతో జులై 5, 2019న నూతన పాలకవర్గం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఐదేండ్లఉద్యోగులతో కలిసి పని చేయడం ఎంతో ఆనందంగా ఉందని, ప్రతి ఉద్యోగి కూడా స్నేహపూర్వకంగా కలిసిమెలిసి పని చేశారని అన్నారు. ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో రోడ్లు డ్రైనేజీ, స్కూల్ మరమ్మతులు, దళితబంధు, బీసీ బందు, ఎన్నో అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో వరంగల్ అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ అడిషనల్ కలెక్టర్ రాధిక, జెడ్పీ సీఈవో రామ్‌రెడ్డి, సూపరింటిండెంట్ ఉదయభాస్కర్, డిప్యూటీ సీఈవో పవన్, ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాల నుంచి త్రిబుల్ ఐటీకి ఐదుగురు ఎంపిక

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని చల్వాయి మోడల్ పాఠశాల నుండి ఐదుగురు అమ్మాయిలు బాసర ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నిజాముద్దీన్ తెలిపారు. మోడల్ పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ నిజాముద్దీన్ మాట్లాడుతూ పాఠశాలలో చదివిన ఐదుగురు విద్యార్థినులు సూదిని హస్విత 10/10, గంద్రకోట అను 10/10, దూడల సాహితి 9.8/10, మందాడి అక్షిత 9.8/10, కొయ్యల భార్గవి 9.8/10లు బాసర ట్రిపుల్ ఐటి ఐఐటీ కి ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు వర్షం వ్యక్తం చేశారు. పాఠశాల నుండి విద్యార్థులు అత్యద్భుతమైన ప్రతిభను కనబరుస్తూ పాఠశాలకు మంచి పేరు ప్రతిష్టలు తెస్తున్నారని అన్నారు. ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా ఎంతో కష్టపడి ఇలాంటి ఫలితాలని సాధించాలని అందుకు తగ్గట్టుగా తర్ఫీదు ఇస్తున్నామని అన్నారు.



సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

సీఐ రంజిత్‌రావు

పోలీస్ కళాజాత ప్రదర్శనల ద్వారా అవగాహన

నవతెలంగాణ-శాయంపేట

నేటి ఆధునిక కాలంలో రోజురోజుకు సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని శాయంపేట సర్కిల్ సీఐ పి రంజిత్‌రావు అన్నారు. మండలంలోని వసంతాపూర్ గ్రామంలో గురువారం రాత్రి బాల్య వివాహాలు, మద్యం మత్తులో ప్రమాదాలు, సైబర్ నేరాలపై పోలీస్ కళాజాత బృంద ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఐ రంజిత్‌రావు పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలను నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. గ్రామాలలో బాల్య వివాహాలు జరిగినట్లయితే పోలీసులకు, ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. యువత గంజాయి, గుట్కా లాంటి మాదక ద్రవ్యాల బారిన పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. మద్యం మత్తులోనే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అత్యవసర పరిస్థితులలో డయల్ 100సేవలను వినియోగించుకోవాలని సూచించారు. యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సన్మార్గంలో పయనిస్తూ కన్న తల్లిదండ్రులకు, పుట్టిన గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. సమాజ సేవకు పాటుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ప్రమోద్ కుమార్, కళాజాత సభ్యులు పాల్గొన్నారు.

ఎంపీపీకి యువత కతజ్ఞతలు

నవతెలంగాణ-మహదేవపూర్

మండల ప్రజల చిరకాల కోరిక తీర్చినందుకు ఎంపీపీ రాణి భాయ్ రామారావుకు యూత్ నాయకులు ఆనకారి ప్రభాకర్, కలికోట దేవేందర్, అయిపోద్దీన్, కోలా అశోక్‌యాదవ్, జాడి గట్టయ్య, పోత రమేష్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. కొంతకాలంగా మండల ప్రజలు మండల కేంద్రంలో పిల్లల పార్కు క్రీడాకారులకు వాకింగ్ పార్కు, జిమ్ ఏర్పాటుకు కృషి ప్రారంభించినందుకు సంతోషం వ్యక్తం చేశారు

నూతన ఆవిష్కరణలకు దరఖాస్తు చేసుకోవాలి : జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-భూపాలపల్లి

నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టే ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా సృజనాత్మకత కలిగిన నూతన ఆవిష్కర ణలు రూపొందించిన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ... సమాజ శ్రేయస్సు కోసం నూతన ఆవిష్కరణలు తయారు చేసి ఉంటే, తెలంగాణ ఇన్నోవేషన్‌సెల్‌కు ఆ ఆవిష్కరణల పూర్తి వివరాలు పంపాలని, ఏదైనా సమస్యకు ఆవిష్కరణ ద్వారా పరిష్కారం కనుగొంటే వాటి పూర్తి వివరాలు 100పదాల్లో రాసి పంపాలని సూచించారు.ఆవిష్కరణ లకు సంబంధించిన అన్ని వివరాలు టీజీఐసీ వాట్సాప్ నెంబర్‌కు ఆగస్టు-3, 2024వ తేదీ వరకు 9100678543 పంపాలని అన్నారు. ఎంపిక చేసిన ఆవిష్కరణలు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించే అవకాశం కల్పించబడుతుందని కలెక్టర్ తెలిపారు.

అధికారులు, బ్యాంకర్లు కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు అధికారులు, బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్‌సింగ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని బ్యాంకర్లు, అధికారులతో జిల్లా స్థాయి డిసిసి -డిఎల్ఆర్సి సమీక్షా సమావేశం లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ ఆర్ సత్యనారాయణ మూర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు రుణాల పంపిణీ, స్వయం సహాయక సంఘాలు, స్వశక్తి సంఘాల ఋణాల రికవరీలు సకాలంలో చేయాలన్నారు. 2024-25కు జిల్లా రుణాల లక్ష్యం రూ.4581, కోట్లు, పంట ఋణల లక్ష్యం రూ.1847కోట్లు అన్నారు. అనంతరం బ్యాంకర్ల వారీగా వివిధ శాఖల ద్వారా అందిస్తున్న రుణాల మంజూరు, లక్ష్యాలు గురించి సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం అన్నీ బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు పక్కగా ప్రణాళికలు చేయాలన్నారు. సమావేశంలో నాబార్డ్ ఏజిఎం చంద్రశేఖర్, ఆర్బీఐ ప్రతినిధి డియోజిత్ భర్వ, డివిహెచ్పో మరియాన్న, సంబధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మహబూబాబాద్

నాయి బ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (నోపా) ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు ఇచ్చే పురస్కారాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై కృష్ణ ప్రసాద్ కొలిపాక మల్లయ్యలు తెలిపారు. గురువారం మహబూబాబాద్‌లో నలంద డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 14వ తేదీన మహబూబాబాద్ లోని గంగపుత్ర భవన్లో 2023-24లో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు నగదు పురస్కారంతో పాటు వారి తల్లిదండ్రులకు సన్మానిస్తామన్నారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగం సాఫ్ట్వేర్ ఉద్యోగం పొందిన వారికి నీట్ లో ఎంసెట్‌లో మంచి ర్యాంకు పొందిన వారిని సన్మానించినట్లు తెలిపారు. అర్హత కలిగిన వారు 9676806774 ' 9866452112,9347019203,94900 90343, 9949742402లో ఎవరికైనా ఫోన్ ద్వారా గాని వాట్సాప్ ద్వారా గాని ఈనెల 7 లోపుసమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వై కృష్ణ ప్రసాద్, కొలిపాక మల్లయ్య, ఉల్లందుల వెంకటేశ్వర్లు లింగంపల్లి దయానంద్, జంపాల యాకయ్య, ఆగుర్తి సురేశ్ ,తక్కెళ్ళపల్లి వీరభద్రం, నేలపోగుల దుర్గయ్య, ఎడ్ల దశరథం, జంపాల విక్రం, తక్కెళ్ళపల్లి శ్రీనివాస్, రామగిరి రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు 'పుస్తకాలు' అందజేత

జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

నవతెలంగాణ-మహబూబాబాద్

మూడు కొత్త క్రిమినల్ చట్టాలైన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం జులై 1వతేదీ నుండి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయం నుండి పంపబడిన 30 పుస్తకాలను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ అధికారులకు అందచేశారు. గురువారం ఎస్పీ కార్యాలయంలో పుస్తకాలు పంపిణీ చేసి ఎస్పీ మాట్లాడారు. కొత్త చట్టాల గురించి పౌరులకు మార్గనిర్దేశం చేసేందుకు జిల్లా పరిధిలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ పై ఈ సమగ్ర బుక్‌లెట్ ఉంటుందని అన్నారు. అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, ఏఆర్ డిఎస్పీ విజయ్ ప్రతాప్, ఆర్ఐలు భాస్కర్, సాంబాశివారావు, సోములు,అనిల్, డీసీఆర్‌బీ సీఐ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా భరోసా సెంటర్

అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య

నవతెలంగాణ-మహబూబాబాద్

లైంగికదాడికి గురైన బాధితురాలు ఫిర్యాదు చేసినప్పటి నుంచి కేసు ట్రయల్‌కు వచ్చే వరకూ, పరిహారం ఇప్పించేవరకూ 'భరోసా సెంటర్' అండగా నిలుస్తుందని మహబూబాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య అన్నారు. గురువారం జిల్లా కేంద్రం నర్సంపేట బైపాస్ రోడ్డుకు ఉన్న భరోసా సెంటర్‌ను ఆయన సందర్శించారు. పోక్సో చట్టం పరిధిలోకి వచ్చే కేసుల్లోని బాధిత మహిళలను అక్కున చేర్చుకుని వారికి వైద్యుడు, సైకాలజిస్టు, న్యాయాధికారి, పోలీసులు న్యాయ సహాయం చేయడం, ప్రభుత్వం నుంచి పరిహారం ఇప్పించడం వంటి సేవలు అందిస్తారన్నారు. ఈ సేవలు బాధితులకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో 'భరోసా' కేంద్రం పని చేస్తుందని అన్నారు. బాధితులకు నైపుణ్యాలను నేర్పించి, వారిని సమాజంలో ఉన్నతంగా జీవించేలా దోహదపడుతుందన్నారు. అందుబాటులో వున్న లీగల్, మెడికల్, చిన్నారుల కౌన్సెలింగ్ గదులు, స్టేట్మెంట్ రికార్డు సమావేశ గదులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎస్సై రమాదేవి, భరోసా టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గణేష్ ?

నవతెలంగాణ-బయ్యారం

గత నెల 8 తేదీన సుమారు రూ.10 కోట్లతో మండల కేంద్రంలోని ఇంటికి తాళం వేసి పరార్ అయన కిరణాం షాపు యజమాని కైరం కొండ గణేష్‌ని గత శుక్రవారం రాత్రి మహబూబాబాద్ జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నాట్లు విశ్వసనీయ సమాచారం. అధిక వడ్డీలకు డబ్బులు తన అవసరం కోసం తీసుకొని బాధితులకు కట్టలేక కుంటుంబ సభ్యులతో ఇంటికి తాళం వేసి పరార్ అయిన సంగతి తెలిసిందే. బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసి ఇల్లెందు - మహబూబాబాద్ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టిన సంగతి విధితమే. బాధితులకు బయ్యారం అఖిలపక్ష పార్టీల నాయకులు అండగా నిలబడ్డారు. పరారైన గణేష్ ఆచూకి దొరకక పోవటంతో బాధితుల పక్షాన అఖిలపక్ష నాయకులు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసి గోడును వెలబుచ్చుకన్నారు. స్పందించిన మంత్రి పొంగులేటీ, కోరం కనకయ్యలు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌తో మాట్లాడి బాధితులకు న్యాయం చేయాలంటూ అదేశాలు జారీ చేశారు. రంగంలోకి పోలీసులు దిగి గణేష్ కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేప్పటారు. 20 రోజుల తర్వాత వ్యాపారి గణేష్ వారణాసిలో మహబూబాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

ప్రజా ప్రతినిధులకు పదవీ విరమణ వీడ్కోలు

నవతెలంగాణ-గంగారం

మండల పరిషత్, జిల్లా పరిషత్ ప్రజా ప్రతినిధులు పదవీకాలం విజయవంతంగా ముగిసినందున గంగారం మండల ప్రజా పరిషత్ ప్రెసిడెంట్ సువర్ణపాక సరోజన జగ్గారావు, జెడ్పీటీసీ ఈసం రమ సురేష్ ,వైస్ ఎంపీపీ ముడిగా వీరభద్ర పోతయ్య, ఎంపీటీసీ భద్రక్క ప్రభాకరన్న , కోఆప్షన్ ఎస్ కే సయ్యద్‌కు మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ తరుపున జాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. గంగారం మండల ప్రజా ప్రతి నిధులు అందరిని మెమెంటో, శాలువాతో సత్కారించి వీడ్కోలు శుభాకాంక్షలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు , ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముడిగా పోతయ్య ప్రధాన కార్యదర్సులు రాదారపు కొమరయ్య, ధనసరి కమలహాసన్, కిసాన్ సెల్ అధ్యక్షులు ధనసరి సారయ్య మహిళ అధ్యక్షురాలు ఈసం నర్సక్క పాల్గొన్నారు

కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసుల తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలీసుల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద ఎస్సై చక్రపాణి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సరియైన దవీకరణ వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ కార్యక్రమం లో సివిల్ సిఆర్పి పోలీసులు ఉన్నారు.



మండల స్పెషల్ ఆఫీసర్‌గా మంకిడి ఎర్రయ్య

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండల స్పెషల్ ఆఫీసర్‌గా మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మంకిడి ఎర్రయ్య బాధ్యతలను శుక్రవారం చేపట్టారు బుధవారంతో మండల పరిషత్ ఎంపీపీ బాధ్యతలు ముగియడంతో జిల్లా పరిషత్ సీఈవో ఆదేశాలతో మంకిడి ఎర్రయ్య మండల స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు

ప్రతి రైతుకు రైతుబంధు వర్తింపజేయాలి

పీఏసీఎస్ చైర్మెన్ చల్ల లింగారెడ్డి

నవతెలంగాణ-గూడూరు

ప్రతి రైతుకు రైతుబంధు వర్తించే విధంగా కృషి చేయాలని పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయంలో రైతుబంధు పథకంపై రైతుల సలహాలు సూచనల నిమిత్తం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు వివిధ గ్రామాల నుండి వచ్చిన రైతులు ముందుగా తమ తమ అభిప్రాయాలను తెలియజేశారు. ఏజెన్సీ గ్రామాల్లో ఎదుర్కొంటున్న రైతుల సమస్యలను పరిష్కరించాలని



కొందరు రైతుల కోరారు. మరికొందరు రైతులు ఏజెన్సీ రైతులు నానేజెన్సీ రైతుల సమస్యలను పరిష్కరించడంతోపాటు రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధర అందించాలని కోరారు. గతంలో గూడూరు మండలంలోని పలువురు రైతులకు పహనీల ద్వారా బ్యాంకు రుణాలు అందించేవారని అదేవిధంగా కొనసాగించాలని కోరారు అనంతరం పిఏసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి మాట్లాడుతూ ఏజెన్సీ గ్రామాల్లోని రైతులందరికీ వ్యవసాయం చేసే ప్రతి రైతుకు తప్పనిసరిగా రైతుబంధు వర్తింప చేయాలని తీర్మానించారు. రైతుల అభిప్రాయాలను సొసైటీ తీర్మానాన్ని ఎమ్మెల్యే మురళి నాయక్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని రైతులందరికీ రైతు బంధు వర్తింపజేసేలా తమ వంతు కృషి చేస్తానన్నారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అభిమన్యుడికి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డిలను పిఏసిఎస్ తరఫున చైర్మన్ చల్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గూడూరు పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు వ్యవసాయ శాఖ అధికారి ఏ రాకేష్, డిసిసిబి బ్యాంకు మేనేజర్ చైతన్య, సొసైటీ డైరెక్టర్లు , నాయకులు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నునవత్ రాధ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి, మైనార్టీ రాష్ట్ర నాయకులు యాకూబ్ పాషా, పార్టీలకు అతీతంగా నాయకులు పాల్గొన్నారు

బాంబో రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు



గూడూరు మండల కేంద్రంలో బాంబో చికెన్ రెస్టారెంట్ ను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ గురువారం ప్రారంభించారు. గూడూరు మండల కేంద్రంలో అన్ని అంగులతో బాంబో రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ ప్రొపరేటర్స్ అరవింద్, భార్గవ్, హేమంత్, గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టి వెంకన్న, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, నాయకులు వాంకుడోత్ కొమ్మాలు ,మధు, చంటి స్వామి స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీపీ,ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ- దంతాలపల్లి

పదవితో సంబంధం లేకుండా ప్రజాసేవ చేసేందుకే రాజకీయ నాయ కులు ముందుకు రావాలని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని గున్నే పల్లి స్టేజి సమీపంలో కుమ్మరి కుంట్ల క్లస్టర్ రైతు వేదికలో నిర్వహించిన ఎంపీపీ, ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఎంపీపీ ఉమా మల్లారెడ్డి అధ్యక్ష తన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవలు అందించిన ప్రజా ప్రతినిధులను అభినందించారు. ప్రజా సమస్యల కోసం గ్రామాల అభివద్ధి కోసం ప్రజా ప్రతినిధులు కషి చేయాలని రాజకీయాలు పదవులకు అతీతంగా గ్రామాల అభివద్ధికి కషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీపీ ఉమా మాట్లాడుతూ మండల



వ్యాప్తంగా ఉన్న ప్రజానీకానికి సేవ చేయడానికి నా వంతు కషి చేస్తానన్నారు. జిల్లా వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి , పిఏసిఎస్ చైర్మన్ సంపేట రాము గౌడ్, వైస్ ఎంపీపీ కొంపల్లి పద్మ వెంకన్న, ఎంపీడీవో వివేక్రం, ఎం పి ఓ అప్సర్ పాషా, ఎంపీటీసీలు కుమ్మినేని సతీష్, నెమ్మది యాకయ్య, దుబ్బాకుల వెంకన్న, రమణారెడ్డి, నాయకులు బట్టు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

హైలెవల్ వంతెన, ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-మహాదేవపూర్

వర్షకాలంలో చంద్రుపెల్లి వాగు ఉద్రీకతో వాగు ఉప్పొంగి రహదారిలేక ప్రజలు తీవ్రఇబ్బంది పడుతున్నామని, సరస్వతి బ్యారేజ్ బ్యాక్ వాటర్ వల్ల దిగువన ఉన్న చంద్రుపెల్లి, నాగపెల్లి గోదారిలో ఇసుక మేటలు పేరుకుపోయి పంటపొలాలు మునిగిపోతున్నాయని హైలెవల్‌వంతెన, ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. మహాదేవపూర్ మండలకేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బుధవారం సాయంత్రం వచ్చిన ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబును కలిసి విన్నవించారు. సమస్యలను పరిష్కరించాలని మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు, మాజీ సర్పంచ్ జాడి సురేందర్, మండల కాంగ్రెస్ నాయకుడలు కొండగొర్ల సంతోష్, మాజీ ఉపసర్పంచ్ ఎలాది ఇంద్రసేన్, ఆలం నాగేష్ కోరారు.




ఘనంగా ఎర్రబెల్లి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-పెద్దవంగర:

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకున్నారు. పార్టీ కార్యాలయ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవ స్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, జెడ్పీటీసీ శ్రీరామ్ సుధీర్ మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేసిన ఘనత ఎర్రబెల్లి దయాకర్ రావు దే అని అన్నారు. పలువురు యూత్ నాయకులు రక్తదా నం చేశారు. కార్యక్రమంలో నాయకులు దుంపల సమ్మయ్య, విశ్వనాథుల జ్ఞానే శ్వర చారి, చింతల భాస్కర్, ధరావత్ రాజేందర్, భీమా, ఆరుట్ల వెంకట్ రెడ్డి, రెడ్డబోయిన గంగాధర్, వీరన్న, కష్ణమూర్తి, నీలం సోమయ్య, చిలుక బిక్షపతి, షర్ఫోద్దీన్, రాంమూర్తి, దుంపల వేణు, అనుదీప్, తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా నరసింగరావు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండల పరిషత్తు ఎంపీపీ పదవీకాలం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారులను నియమించింది. అందులో భాగంగా సివిల్ సప్లై అధికారులు నర్సింగరావు మహాదేవపూర్ మండల పరిషత్తు ప్రత్యేక అధికారిగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నియమించారు. ఇకనుండి ఎలక్షన్ అయ్యేవరకు ప్రత్యేక అధికారిగా ఉంటారని అధికారులు తెలిపారు.

దొడ్డి కొమురయ్య వర్ధంతి విస్మరించిన అధికార యంత్రాంగం

నవతెలంగాణ-మహాదేవపూర్

తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతిని మండలస్థాయి అధికారుల యంత్రాంగం మరిచిపోయిందని పలువురు గురువారం ఆరోపించారు. గత ప్రభుత్వం దొడ్డి కొమురయ్య జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని ఆదేశాలు చేసినప్పటికీ కేవలం జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో మాత్రమే దొడ్డి కొమురయ్య వర్ధంతిని జరిపారు. కానీ మండల స్థాయి మాత్రం ఇటు ప్రభుత్వం, అటు యాదవ సంఘం నాయకులు కూడా వర్ధంతిని జరపకపోవడం పట్ల పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.

అందరికి కృతజ్ఞతలు : మంచినీళ్ల దుర్గయ్య

నవతెలంగాణ-మహాదేవపూర్

మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆశీస్సులతో అన్నారం ఎంపీటీసీగా అవకాశం ఇచ్చిన స్థానిక ప్రజలు, యువత ,అభిమానులకు, అన్నారం, చంద్రుపల్లి, నాగపెల్లి, మద్దులపల్లి, పల్గుల కుంట్ల ప్రజలకు అన్నారం తాజా మాజీ ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య కృతజ్ఞతలు తెలిపారు. గడిచిన 5ఏండ్ల పాలనలో ప్రతిపక్షంలో ఉండి కూడా నిధులు తెప్పించి గ్రామాలలో అభివృద్ధికి కృషి చేశానని అన్నారు. పదవీ విరమణ పదవికి మాత్రమేనని, సేవకు కాదు అన్నారు.



మహాత్మా జోయతిరావు పూలే పాఠశాలను జిల్లా మలేరయా అధికారి సందర్శన

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ బాలికల పాఠశాలలో అయోధ్య పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా మలేరియా అధికారి డాక్టర్ సుధీర్ రెడ్డి సందర్శించారు, రెసిడెన్షియల్ స్కూల్ చుట్టూ పరిసరాలను ,వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూం క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మొత్తం 45 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశాఎఱ. ముగ్గురు విద్యార్థులకు రక్తనమునాలను సేకరించారు. సహస్ర అనే విద్యార్థిని ఛాతీలో నొప్పితో బాధపడుతుండగా గూడూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు పంపించారు. అనంతరం మహబూబాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించి తల్లిదండ్రులకు అప్పగించారు. ప్రిన్సిపాల్ రాధిక, ఆర్బిఎస్కె వైద్యురాలు పుష్పలత, హెల్త్ ఎడ్యూకెటర్ పురుషోత్తం, హెచ్ఇఓ లోక్యా నాయక్, పిహెచ్ఎన్ కోమల, సూపర్వైజర్ గణేష్, సిబ్బంది పాల్గొన్నారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

వివాహం అవ్వడం లేదని పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఫతేపురం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే... ఫతేపురం గ్రామానికి చెందిన కుంభం సంపత్‌రెడ్డి(38) కొద్ది రోజులుగా తనకు వివాహం అవడం లేదని మదనపడుతున్నాడు. ఈక్రమంలో ఇంట్లో అందరూ పడుకున్న సమయంలో ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. అతని అన్నయ్య యాకుబ్ రెడ్డి గమనించి సంపత్ రెడ్డిని ఆస్పత్రికి తరలించే లోపే మృతిచెందాడు. మతుడి తండ్రి కుంభం ఉప్పల్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

మనస్తాపానికి గురై వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ- దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లాలోని దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలో ఓ వివాహిత ఎలుకల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం రాత్రి మృతిచెందింది. పోలీసుల కథనం ప్రకారం దంతాలపల్లి మం డలం బీరిసేటి గూడెం గ్రామానికి చెందిన రాధమ్మ కూతురు డప్పు కాటి ఉమారాణి(30) నర్సింహులపేట మండలం ముంగిమడుగు గ్రామానికి చెందిన దేవదానంతో 14 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. జూన్ నెల 26న పిల్లలను తీసుకుని తల్లిగారి ఇంటికి వెళ్ళింది. కట్నం కింద ఇస్తానన్న 10 గుంటల భూమి విషయంలో తల్లీకూతుర్ల మధ్య చిన్న వివాదం జరిగింది. దీంతో ఉమారాణి మనస్తాపానికి గురై ఉమారాని ఎలుకల మందు తాగింది. కడుపు నొప్పి వస్తుందని తల్లితో కలసి హన్మకొండ హాస్పటల్‌కు వెళ్లగా మందలించడంతో ఎలుకల మందు తాగినట్లు చెప్పింది. దీంతో హాస్పటల్ లో అడ్మిట్ కాగా చికిత్స పొందుతూ మృతి చెందింది. తల్లి రాధమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కరుణాకర్ చెప్పారు.



మాజీ ఎంపీపీకి కృతజ్ఞతలు

నవతెలంగాణ-మహదేవపూర్

మాజీ ఎంపీపీ రాణి భాయ్‌రామారావుకు యూత్ నాయకులు ఆనకారి ప్రభాకర్ కలికోట దేవేందర్, అయిపోద్దిన్, కోలా అశోక్ యాదవ్, జాడి గట్టయ్య పోత రమేష్ గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కొంత కాలంగా మండల ప్రజలు మండల కేంద్రంలో పిల్లల పార్కు క్రీడాకారులకు వాకింగ్ పార్కు జిమ్ కోసం ఎంపీపీ ప్రత్యేక చొరవ తీసుకొని మంత్రి డి శ్రీధర్ బాబుతో బుధవారం ప్రారంభించిందని సంతోషం వ్యక్తం చేశారు

మహాదేవపూర్ పీఏసీఎస్‌కు జాతీయ కో-అపరేటివ్ డెవలప్మెంట్ ఎక్స్‌లెన్స్ అవార్డు

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ పీఏసీఎస్‌కు జాతీయ కో-అపరేటివ్ డెవలప్మెంట్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. జాతీయ కో-అపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం ప్రాంతీయ కో-అపరేటివ్ ఎక్సులెన్స్ అండ్ మెరిట్ 2023 అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. మహాదేవపూర్ ప్రాథమిక సహకార సంఘం సేవలు గుర్తించి రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మం త్రి తుమ్మల నాగేశ్వరరావు, టీజీసీఏబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు ఎక్సులెన్స్ అవార్డుతో పాటు రూ.25000 చెక్ ప్రోత్సాహకాన్ని అందజేశారు. పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి, వైస్ చైర్మన్ పెండ్యాల అనిల్ ,సంఘం సభ్యులు సీఈవో కుమ్మరి రాజబాబుపాటు అధికారులు ఎన్‌సీడీసీ ఎండీ ఎమ్ గోపి, కో అపరేటివ్



ఎక్సుకుటివ్ డైరెక్టర్ దుబాసి , డైరెక్టర్ ఆఫ్ కో అపరేటివ్ రిజిస్టర్ ఆఫ్ కో అపరేటివ్ సొసైటీ ఆఫీసర్ ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

సీఐని కలిసిన ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్షం కుమారస్వామి

నవతెలంగాణ-ఆత్మకూరు



ఆత్మకూరు నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన ఆర్. సంతోష్ ను గురువారం మండల ఫర్టిలైజర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్షం కుమారస్వామి మర్యాద పూర్వకంగా కలిసి బోకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట నీరు కుళ్ళ కాంగ్రెస్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం రాజు, నాయకులు నదునూరు రఘు ఉన్నారు.

అంగన్‌వాడీలకు ముగిసిన శిక్షణ తరగతులు

నవతెలంగాణ-పరకాల

పరకాల ప్రాజెక్ట్ సిడిపిఓ పరిధిలోని పరకాల, శాయంపేట ఆత్మకూర్, నడికూడ, దామెర, మండలాల ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లకు ప్రీ స్కూ ల్ శిక్షణ తరగతులను పట్టణంలోని శ్రీ గణపతి డిగ్రీ కళాశాలలో 12 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ పదిమంది సూపర్వైజర్లు రెండు టీములుగా ఏర్పడి జాతీయ విద్యావిధానం 2020శిక్షణ తరగతులను నిర్వహించడంతో పిల్లలకు బోధించే మెలుకులపై విధివిధానాలను అంగన్వాడీ టీచర్లకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కాలంలో టీచర్లకు సదుపాయాలు కల్పించిన గణపతి కళాశాల యాజమాన్యం నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు హేమలత, పుణ్యవతి, శ్రీదేవి, రోజారాణి, పద్మావతి, సునీత, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు మల్లన్నకు రుద్రాభిషేకం

నవతెలంగాణ-ఐనవోలు

శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానము నందు గురువారం మాసశివరాత్రి సందర్భంగా శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, రుద్ర హెూమం, శ్రీస్వామి వారి కళ్యాణం,ఒగ్గు పూజరులచే పెద్ద పట్నం కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో దేవాలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, అర్చకులు ఐనవోలు మధుకర్ శర్మ, వేదపండిట్ గట్టు పురుషోత్తం శర్మ, విక్రాంత్ వినాయక్ జ్యోషి, అర్చక సిబ్బంది పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.

ఘనంగా ఎర్రబెల్లి జన్మన వేడుకలు

నవతెలంగాణ-కొడకండ్ల

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం మండల కేంద్రంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జన్మదిన వేడుకలను జరిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రామవరం అధ్యక్షుడుగా సురేందర్‌రెడ్డి

నవతెలంగాణ-కొడకండ్ల

గత కొంతకాలంగా ఖాళీగా ఉన్న మండలంలోని రామవరం గ్రామానికి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు నియామకం గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ నూతన అధ్యక్షునిగా పెంతల సురేందర్‌రెడ్డిని నియమించారు. ఈ సందర్భంగా సురేందర్‌రెడ్డి మాట్లా డుతూ రామవరంలో పార్టీని మరింత అభివృద్ధి చేస్తానని పార్టీ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటానని తనపై నమ్మకం ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానన్నారు. తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు గ్రామ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలఅధ్యక్షుడు సురేష్‌నాయక్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా లత

నవతెలంగాణ-లింగాలఘనపురం



జనగామ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జనగామ జిల్లా హార్టికల్చర్, సెరికల్చర్ అధికారి కేఆర్.లత మండల పరిషత్ కార్యాలయం లింగాల గణపురం నందు మండల ప్రజా పరిషత్ లింగాల ఘనపురం స్పెషల్ ఆఫీ సర్‌గా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను నిర్వహించాలి

నవతెలంగాణ-పరకాల

ఈనెల 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్రకార్యదర్శి జిల్లెల్ల మురళి అన్నారు. గురువారం పట్టణంలోని మాదారం కాలనీలో నాగెల్లి సంతోష్ అధ్యక్షతన జరగగా ముఖ్య అతిథిగా మురళి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జిల్లెల్ల సంపత్,మహేందర్,సదానందం, సన్నీ, రవి తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి రూ.3 లక్షల ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నజనగామ మండలంలోని పెంబర్తికి చెందిన నందిగామ ఆంజనే యులుకు స్థానిక కాంగ్రెస్‌జిల్లా కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి రూ.3 లక్షల విలువైన ఎల్ఓసీని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జనగామ మండల అధ్యక్షులు నర్సిరెడ్డి, నర్సింగరావు, పిఎసిఎస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్ యాదవ్, మెడ శ్రీనివాస్, నాయకులు ఖైరతాపురంమహేందర్‌రెడ్డి, దుర్గేష్, మచ్చ ప్రవీణ్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ అందజేత

నవతెలంగాణ-నర్మెట్ట



మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు బైద శ్రీధర్ బ్రెయిన్ స్ట్రోక్తో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం పెద్ద మొత్తంలో డబ్బులు అవసరం పడటంతో మంబసభ్యుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర పార్టీ నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే స్పందించి రూ. 2,30,000 ల ఎల్వోసీ పత్రాన్ని మంజూరి చేయింది బాధిత టంబసభ్యులకు గురువారం అందించారు. ఈ సందర్భంగా నాగపురి కిరట్కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించినట్లు ఎర్కొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అందంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పండ్ల బాలనర్సయ్య, బైరగోని లక్ష్మయ్య, లింగాల సిద్దయ్య, బైరగోని సురేందర్, మినుగుల చంద్రయ్య, గంగం ప్రభాకర్ రెడ్డి ఇది చంద్రారెడ్డి, కష్టారెడ్డి, సుధాకర్, మధుసూదన్రెడ్డి, బైరగోని స్వామి, చెక్కిళ్ల వెంకటేశ్వర్లు. రాములు, కనరరాజు, యాదగిరి, శ్రీహరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ జన్మనిచ్చిన మండలానికి రుణపడి ఉంటా

జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం



జనగామ జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్మన్ గిరిబోయిన భాగ్యలక్ష్మి అధ్యక్షతన గురువారం జరిగిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న లింగాల ఘనపూర్ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ నా అయిదు సంవత్సరాల ప్రజా జీవితంలో నేను చాలా సంతప్తిగా ఉన్నాను. ప్రభుత్వం స్థానిక సంస్థలకు అరకొర నిధులు కేటాయించిన నాకు పరిచయాలతో మండలానికి నిధులు తీసుకరాగలిగిన. నాకు అధికారులు మంచి సహకారాన్ని అందించారు. కరోనా కష్ట కాలంలో ప్రజలకు అండగా నిలబడి అనేక మందికి సహాయం చేసిన అది మరుపు రానిది. ప్రభుత్వ నిధులే కాకుండా నా సొంత ఖర్చులతో యువత కోసం ఓపెన్ జిమ్ , లైబ్రెరీలు ఏర్పాటు చేశా. ఎంతో మంది నిరుపేద విద్యార్థులకు విద్య ఖర్చుల నిమిత్తం, వైద్యం ఖర్చుల నిమిత్తం సహాయం చేశాం. ఒక్కటి మాత్రం చెప్పగలను నాకు రాజకీయ జన్మనిచ్చిన నా లింగాలఘనపురం మండలానికి నేను ఎప్పుడికి రుణపడి ఉంటా. నేను ప్రజా జీవితంలోనే ఉంటా.... ప్రజలకు నిరంతరం సేవలు అందిస్తూనే ఉంటా అన్నారు.

పోలీస్‌స్టేషన్ తనిఖీ చేసిన సెంట్రల్ జోన్ డీసీపీ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ సెంట్రల్‌జోన్ డిసిపి ఎస్‌కే.సలీమా, గురువారం సాయంత్రం పరిశీలించారు. సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై గోదరి రాజకుమార్ లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసుల్లో భాగంగా ప్రజలతో సత్సంబంధాలు నెరవేరుస్తూ, నేరస్తులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. సామాజిక సేవలో భాగంగా ప్రజలతో మమేకం కావాలని సూచించారు. రైతులకు నకిలీ విత్తనాల అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాదకద్రవ్యాలు, గంజాయి, వాటిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలన్నారు. ఆమె వెంట కాజీపేట ఏసిపి తిరుమల్ ఉన్నారు.

దొడ్డి కొమురయ్య బలిదానం అజరామరం











నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

దొడ్డి కొమురయ్య బలిదానం అజరామరం అని సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలోని సాయుధ తెలంగాణ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ భవన్‌లో గురువారం సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య సాధారణ పేద రైతు కుటుంబంలో పుట్టి తమ అసమాన త్యాగాల ద్వారా పీడిత ప్రజల కోసం నిలబడడం వలన చరిత్రలో అజరామరంగా నిలిచిపోయారన్నారు. 1946 జూలై 4న దొడ్డి కొమురయ్య అమరత్వం పొందినరోజు ఆనాడు విస్నూర్ దేశముక్ సాగించిన ఆగడాలకు కొమురయ్య బలిదానం కొలిమీ వలే రాజుకుని భూస్వాముల ఆగడాలని కాల్చిబూడిద చేసిందని పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య విసునూరు దేశముక్ రామచంద్రారెడ్డి, ఆయన కుమారుడు బాబు దొర అరాచారా చకాలకు ఎదురు తిరిగి పోరాటం చేసిన గొప్ప ధైర్యశాలి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు అశోక్ బాబు, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య బోగ్గారపు లక్ష్మణ్, ఉపేందర్, రాకేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలగణపురం : మండలం కేంద్రంలో దొడ్డి కొమురయ్యకు 78వ వర్ధంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి సీపీఎం మండల బాధ్యులు తూటి దేవదానం పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు తొలి అమరవీరుడు కొమురయ్య ఆశయసాధనకు కృషి చేయాలన్నారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...

జనగామ కలెక్టరేట్ : దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. దొడ్డి కొ మురయ్య 78వ వర్ధంతి సందర్భంగా జనగామ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కొమురయ్య చిత్రపటానికి గురువారం ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ భూమి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా అవలంభించిన పోరాటంలో దొడ్డి కొమురయ్య తొలి అమరుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలి

హనుమకొండ చౌరస్తా : తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య పోరాట చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. గురువారం హనుమకొండ బాల సముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతిని సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా దొడ్డికొమురయ్య చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కర్ణాకర్, రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మారుపాక అనిల్, జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, వేల్పుల సారంగపాణి, కొట్టెపాక రవి, ఏశబోయిన శ్రీనివాస్, కండె నర్సయ్య, రమేష్ దేవా, కొట్టె వెంకటేష్, అంబి సాంబయ్య, బొట్టు బిక్షపతి, నిమ్మల మనోహర్, రత్నం తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : నిజాం నిరంకుశ పాలనకు, దొరల భూస్వాముల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిపిఐ మండల కార్యదర్శి బత్తిని సదానందం పిలుపునిచ్చారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారు ప్రభుత్వ భూమిలో నిరుపేదలు వేసుకున్న గుడిసెల ప్రదేశంలో గురువారం దొడ్డి కొమరయ్య 78వ వర్ధంతి వేడుకలను సిపిఐ మండల కార్యదర్శి సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి అనుకారి అశోక్, సముద్రాల రవి, ఓల్లాల రమేష్, ఎండి అంకుషావలి, ఉస్మాన్, కుక్కల సుగుణ, రమ, తదితరులు పాల్గొన్నారు.

దామెర : భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ విప్లవ పోరాటంలో తొలి అమరుడు దొడ్డి కొమురయ్య బలిదానం తెలంగాణ ప్రజలను చైతన్యపరిచి దొరలను భూస్వాములపై పోరాటం చేస్తూనే పదివేల ఎకరాల భూమిని పంచారని గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య అన్నారు. దొడ్డి కొమురయ్య 78వ వర్ధంతి సందర్భంగా దామెర మండల కేంద్రంలోని యాదవ సంఘం కమ్యూనిటీ హాల్లో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం లింగయ్య మాట్లాడుతూ తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో భూస్వాముల దోపిడీ దౌర్జన్యాలతో పాటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాటి ప్రజలను ఐక్యం చేసి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసిన వ్యక్తి దొడ్డి కొమురయ్య అన్నారు. దేశ చరిత్రలో లిఖించదగిన పోరాటం అన్నారు. ఈ కార్యక్రమంలో మిరియాల రవి గాజారాజు పెంట రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-జఫర్‌గఢ్



నీట్ పేపర్ లీకేజీ సమస్యపై ప్రధానమంత్రి మోడీ స్పందించకపోవడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ విమర్శించారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన భారత్ బంద్ లో పాల్గొని మాట్లాడాతూ. దేశవ్యాప్తంగా నీట్ సమస్యతో 24 లక్షల మంది విద్యార్థులు వారి భవిష్యత్తు చిక్కుల్లో పడిందని ఆవేదన చెందుతుంటే కనీసం దేశ ప్రధాని స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. భారత దేశ ప్రధానిగా మూడవసారి ఎన్నుకుంటే కనీసం ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. విద్యార్థులపై కూడా అదే చిన్న చూపు చూడడం విచారకరమన్నారు. వైద్య విద్యలో ఇంత పెద్ద అవినీతి జరగడం, దీనిలో అధికారుల పాత్ర కూడా ఉందని, వారిపైన కఠిన మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు పరిధిలో నీట్ పరీక్ష అవకతవకలపై న్యాయ విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా కరీంనగర్ ఎంపీ కేంద్రమంత్రి బండి సంజయ్ నీట్ విద్యార్థుల పై స్పందించకపోవడం ఏమాత్రం విద్యార్థులు సహించ బోరన్నారు. పదోవ తరగతి ప్రశ్నపత్రం లీకేజీ జరిగినపుడు బండి సంజయ్ విద్యార్థులకు లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, కాని ప్రస్తుతం దేశం మొత్తం నీట్ సమస్య వినపడ్తున్న ఏమాత్రం కూడా సోయిలేనట్టు వ్యవహరిస్తున్న బండి సంజయ్ కి తప్పకుండా విద్యార్థులు బుద్ధి చెప్తారన్నారు. ఎక్కడికి అక్కడ బండి సంజయ్ ని అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్షా మళ్లీ నిర్వహణ చేయాలన్నారు. ఎస్ ఎను రద్దు చేయాలని డిమాండ్ చేశారు నష్టపోయిన విద్యార్థులకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంపై ప్రధానమంత్రి స్పందించకపోవడంపై నిరసిస్తూ ఈ జరిగిన భారత్ బంద్ ను విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు, ప్రజలు సహకరించారని అన్నారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు అర్జున్, శ్రీకాంత్, చరణ్, చంటి తదితరులు పాల్గొన్నారు.

బయటపడిన రాజుల కాలం నాటి శివలింగం

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండలం, సదాశివపేట గ్రామంలో ఓ రైతు తన బీడు భూమిని చదును చేస్తుండగా భూమిలో నుండి రాజుల కాలంనాటి శివలింగం బయటపడింది. వెంటనే ఆ లింగం ని తీసి కొబ్బరికాయలు కొట్టి పూజ చేశారు. అక్కడ గతంలో ఏమైనా పురాతన దేవాలయం ఉన్నదా అనే విషయం తెలియాల్సి ఉంది.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలి

సోషల్ మీడియా సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన సంక్షేమ ప్రజల్లోకి విస్తతంగా తీసుకువెళ్లాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి సోషల్ మీడియా ప్రతినిధులకు సూచించారు. గురువారం మండలంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా సమావేశానికి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా ప్రతినిధులకు రాహుల్ గాంధీ స్ఫూర్తితో వైట్ టు వైట్ టీ షర్టులను బహుకరించారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ గ్రామాలతో పాటు మండలాల్లో సోషల్ మీడియా టీం పటిష్టంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను గ్రామస్థాయిలో ప్రజల వద్దకు తీసుకువెళ్లే బాధ్యత సోషల్ మీడియా దేనని సూచించారు. గ్రామానికి, మండలానికి సోషల్ మీడియా ఇన్చార్జులు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపులో సోషల్ మీడియా కీలక పాత్ర పోషించిందని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా సోషల్ మీడియా భవిష్యత్తులో కీలక పాత్ర పోషించాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం సోషల్ మీడియా అప్రమత్తంగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ పటేం నవీన్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి పెండ్యాల వంశీకష్ణ, పాలకుర్తి నియోజకవర్గం కోఆర్డినేటర్ కొండ శ్రీను, తొర్రూర్ మండల కోఆర్డినేటర్ రవికుమార్, పెద్దవంగర కోఆర్డినేటర్ సమ్మయ్య గౌడ్, రాయపర్తి కోఆర్డినేటర్ బండి రాజేందర్, దేవరుప్పుల కోఆర్డినేటర్ ప్రదీప్, కొడకండ్ల కోఆర్డినేటర్ బత్తుల వెంకన్న, పాలకుర్తి కోఆర్డినేటర్ సంపత్ రెడ్డి తో పాటు సోషల్ మీడియా బాధ్యులు పాల్గొన్నారు.

నేడు మండల పరిషత్‌లో వీడ్కోలు సమావేశం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల ప్రజాపరిషత్ పాలక మండలి కాల వ్యవధి పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో పాలక మండలికి వీడ్కోలు సమావేశం నిర్వహిస్తున్న ట్లు ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ కేతపాక సునితరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ పాలక మండలి సభ్యులు, కార్యాలయ సిబ్బంది పాల్గొంటారని వారు తెలిపారు.

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

నవతెలంగాణ-దామెర



దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలను మూసివేతను ఆపాలని నీట్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అక్రమాలపై విచారణ జరిపి మళ్ళీ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ గురువారం విద్యాసంస్థల బంద్‌లో భాగంగామండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంట ర్ వద్ద మానవహారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి డి తిరుపతి మాట్లాడుతూ దేశంలో 24 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాసి ఉంటే వారి గురించి ప్రధాని కనీసం స్పందించకపోవడం చాలా బాధాకరం అన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రిని తొలగించకపోవడం దురదృష్టకరం అన్నారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు మొలుగూరి అశోక్, డివైఎఫ్ఐ కార్యకర్తలు మట్ట సాత్విక్, బండి రాజేష్ కుమార్, పెంట పవన్, విష్ణువర్ధన్, శివ, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వాకర్స్ పాత్ర కీలకం

వరంగల్ ప్రెస్ క్లబ్ ఈసీ మెంబర్ కందుకూరి సంజీవ్

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో వాకర్స్ పాత్ర కీలకమని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిగ్యూటీవ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. హసన్‌పర్తి పెద్ద చెరువు కట్టపై వాకర్స్‌కు అనువుగా కట్ట చదును పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం వాకర్స్ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఈ సందర్భంగా సుమారు రెండు కిలో మీటర్ల కట్టకు ఇరువైపుల ఉన్న చెత్త చెదారాన్ని, ముళ్ళ కంచెను తొలగించారు. ఈ కార్యక్రమంలో హసన్‌పర్తి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, ప్రధాన కార్యదర్శి ఆరెల్లి వెంకటస్వామి, కోశాధికారి కోడెల మురళి, సంయుక్త కార్యదర్శి పర్శ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మండల స్పెషల్ ఆఫీసర్‌గా మేన శ్రీనివాస్

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి మండల స్పెషల్ ఆఫీసర్‌గా జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేన శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన హసన్‌పర్తి ఎంపీడీవోగా పనిచేసి ప్రస్తుతం మండల స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మేన శ్రీనివాస్‌ను ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. ఈ కారర్రమంలో ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ రవిబాబు, ఏపీఓ విజయలక్ష్మీ, సూపరింటెండెంట్ సునీల్, సీనియర్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రీ ప్రైమరీ స్కూల్‌గా అంగన్‌వాడీ కేంద్రాలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ ప్రైమరి స్కూల్స్‌గా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకుందని ఇక నుంచి ప్రతి అంగన్‌వాడీ కేంద్రం ప్రీప్రైమరీ స్కూల్స్‌గా కొనసాగుతాయని సీడీపీఓ పి.స్వరూప అన్నారు. మండలంలోని భీమారం జిల్లా పరిషత్ పాఠశాలలో భీమదేవరపల్లి ప్రాజెక్టు కింద నిర్వహిస్తున్న 2వ బ్యాచ్ అంగన్‌వాడీ టీచర్లకు ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్‌పై శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీడీపీఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండలంలోని 77 అంగన్‌వాడీ కేంద్రాలలోని టీచర్లకు ప్రీప్రైమరీ ఎడ్యుకేషన్‌ను రెండు బ్యాచ్‌లుగా శిక్షణ ఇవ్వడమైందన్నారు. ప్రతి బ్యాచ్‌లోని అంగన్‌వాడీ టీచర్లు ప్రీప్రైమరీ స్కూల్స్‌ను సమర్ధవంతంగా నిర్వహించడానికి అంగన్‌వాడీ కేంద్రాల తోడ్పాటు ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎస్.కల్పన, సుజాత, శిరిష, అంగన్‌వాడీ వివిద గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రామచంద్రంకు ఓయు డాక్టరేట్

నవతెలంగాణ-లింగాలఘనపురం



గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్థిక శాస్త్ర లెక్చరర్ ఏదునూరి రామచంద్రంకు ఉస్మానియా యూనివర్శిటీ డాక్టరేట్ ప్రకటించింది. మండలంలోని కళ్లెం గ్రామానికి చెందిన ఏదునూరి రామచంద్రం 2017లో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్థిక శాస్త్ర విభాగంలో పిహెచ్‌డి అడ్మిషన్ పొంది డాక్టర్ రత్నకుమారి పర్యవేక్షణలో 'ఆదిలాబాద్ జిల్లాలోని షెడ్యూల్ తెగల స్వయం ఉపాధి పథకాల సమస్యలు, సూచనలు' అనే అంశంపై తమ పరిశోధనను సమర్పించారు. జూన్ 26న తన పీహెచ్‌డి వైవానీ పూర్తిచేసినట్లు తెలిపారు. తను ఈ స్థాయి రావడానికి అనుక్షణం కష్టపడిన తల్లిదండ్రులకి రామచంద్రం కృతజ్ఞతలు తెలిపారు. జనగామలో ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో విద్యాభ్యాసాన్ని పూర్తి చేశారు. 2007లో జనగామ జిల్లాలో స్కూల్‌అసిస్టెంట్‌గా ప్రభుత్వ ఉద్యోగాన్ని సాధించడమే కాకుండా 2012 లో ఏపీపీయస్‌సీ నిర్వహించిన జేఎల్ నోటిఫికేషన్ ద్వారా ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ జూనియర్ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడిగా నియమితులయ్యారు. 2016 లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్‌గా జనగామ పట్టణం నందు పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ రామచంద్రంకు అభినందలు తెలిపారు.

తండ్రికి నాలుగేళ్ల చిన్నారి తలకొరివి

నవతెలంగాణ-నర్మెట్ట



మండలంలోని వెల్దండ గ్రామ పంచాయతీ కార్మికుడిగా పనిచేస్తున్న గూటం గట్టు మల్లయ్య (45) అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతిచెందాడు. మృతుడికి కొడుకులు లేకపోవడంతో కూతుర్లు మాత్రమే ఉన్నారు. గట్టుమల్లయ్య పెద్ద కుమార్తె నాలుగేళ్ల వెన్నెల తండ్రికి తలకొరివి పెట్టింది. గ్రామంలో అందరితో కలివిడిగా ఉండే గ్రామ పంచాయతీ సిబ్బంది మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అభం శుభం తెలియని చిన్నారి తలకొరివి ఎట్టడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు. మృతుడికి ఇద్దరు కూతుర్లు, భార్య కళావతి ఉన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో వారికి ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు దోరాడు.

పాలకుర్తి మండల ప్రత్యేక అధికారిగా మగులప్ప

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి మండల ప్రత్యేక అధికారిగా డిఆర్డిఏ పిడి మొగులప్పను నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. మండల పరిషత్తు అధ్యక్షుల పదవీకాలం పూర్తి కావడంతో గురువారం మొగులప్పను మండల ప్రత్యేక అధికారిగా నియమించడంతో ఎంపీడీవో రాములు, గ్రామాల ప్రత్యేక అధికారు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొగులప్ప మండలంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.